Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 189 విశాఖపట్నం, 09 మే 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఓటమి భయంతో మరింతగా మత విద్వేషం : ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికల ప్రారంభానికి ముందు వరకు 400 సీట్లు గెలుచుకుంటామంటూ ధీమా వ్యక్తం చేసిన ఆయన మొదటి దశ పోలింగ్ తర్వాత మాట మార్చారు. ఎన్నికల్లో ఓటమి భయంతో ప్రతి పక్షాలపై దుష్ప్రచారానికి తెరతీస్తూ.. దారుణమైన విద్వేష వ్యాఖ్యలు చేశారు. దేశ సంపదను కాంగ్రెస్ ముస్లింలకు దోచిపెడుతుందని, మీ మంగళసూత్రాలను లాక్కుంటుందని మాట్లాడారు. మతం బూచి పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేందుకు యత్నించారు. అయోధ్య రామ మందిరం, ఆర్టికల్ 370లను ముందుకు తీసుకువచ్చారు.

తాజాగా "కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని తిరిగి ప్రవేశపెట్టకుండా, అయోధ్య రామమందిరానికి 'బాబ్రీ తాళం' వేయకుండా" కాంగ్రెస్‌ను నిరోధించాలంటే లోక్‌సభ ఎన్నికల్లో తనకు 400 సీట్లు అవసరమని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌లోని ఖర్గోన్, ధార్ జిల్లాల్లో మంగళవారం నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేశారు.

రామమందిరంపై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని తోసిపుచ్చాలని కాంగ్రెస్ భావిస్తోందని ఆరోపించారు. అయోధ్యలోని ఆలయానికి బాబ్రీ తాళం వేయాలని, జమ్ముకాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని తిరిగి తీసుకురావాలన్న ప్రణాళికలో కాంగ్రెస్ విజయం సాధించకూడదని చెప్పుకొచ్చారు. నిజానికిది కాంగ్రెస్ మేనిఫెస్టోలో గాని, ఆపార్టీ నాయకుల ప్రసంగాల్లో గాని ఎక్కడా లేదు.

ఎన్నికల

(మిగతా 2లో)

## టీడీపీలోకి సీనియర్ వైసీపీ నేత డి.ఎన్.రెడ్డి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వై.ఎస్.కుటుంబానికి వీరవిధేయుడుగా ఉంటూ విశాఖపట్నం పోర్టు కార్మిక సంఘానికి నాయకత్వం వహిస్తున్న బి.ఎస్.ఆర్. గ్రూప్ కంపెనీల అధినేత డి.ఎన్.రెడ్డిగా విశేష ప్రాచుర్యం గల ద్వారకానాథ్ రెడ్డి నేడు నగర తెలుగుదేశం కార్యాలయంలో ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, పార్టీ నగర అధ్యక్షుడు గండిబాబ్జీల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.

అఖిలభారత సైరా రెడ్డి సంక్షేమ వ్యవహరిస్తున్న డి. ఎన్. రెడ్డి వై.ఎస్. జగన్కు వీర విధేయుడిగా విశాఖపట్నం పోర్టు పూల్ వర్కర్ల సమస్యలపై పోర్టు యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి కేంద్రమంత్రి ద్వారా ప్రభావితం చేసి వారికి న్యాయం చేశారు. ఫలితంగా సుమారు 1500 కుటుంబాలు లాభపడ్డాయి. డి.ఎన్.రెడ్డి అంటే మంచి పేరుంది. వారికి నాయకుడుగా, వారి సమస్యలను నేరుగా ముఖ్యమంత్రితో చర్చించగల సమర్థుడుగా డి.ఎన్. రెడ్డి పేరుతెచ్చుకున్నారు.

వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కొన్ని విధానాలను నచ్చక పార్టీ పెద్దలను ఆరునెలలుగా డి.ఎన్.రెడ్డి ప్రశ్నిస్తున్నారు. అనేక దౌర్జన్యాలపైన, ఇసుక అక్రమ తవ్వకాలపైన, పోలీస్ వేధింపుల పైన పార్టీలోనే డి.ఎన్.రెడ్డి ధ్వజమెత్తారు. పెద్దలు ఈయనను దూరం పెట్టారు. ఎప్పుడైతే తన ప్రశ్నలకు పార్టీనేతలు స్పందించడం లేదో, విద్యార్థుల భవిష్యత్తు విషయంలో తన సూచనలను పరిగణించలేదో అప్పుడే తన మనస్సు విరిగిపోయిందని, వైసీపీ పార్టీ వలన ప్రజలకు భవిష్యత్తు ఉండదని భావించిన డి.ఎన్.రెడ్డి తనంత తానుగా ఆ పార్టీకి దూరమయ్యారు. అయితే ఆయన అభిమానులు, సన్నిహితులు ఆయన రాజకీయాలకు దూరంగా ఉండడం ఇష్టపడక తెలుగుదేశం పార్టీ పెద్దలతో సంప్రదింపులు జరిపారు. డి.ఎన్.రెడ్డి వంటి మచ్చలేని వ్యక్తిని పార్టీలోకి తీసుకుంటే విశాఖపట్నం పోర్టులో తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ తొలిసారిగా జెండా ఎగురవేయవచ్చని, ఎంతోమంది సచివాల కార్యదర్శులు డి.ఎన్.రెడ్డి సూచనలను పాటించి ప్రజలకు మరింత విశేషమైన సేవలు అందిస్తారని, వైసీపీలో అసంతృప్తితో స్తబ్దుగా ఉన్న రెడ్డి కులస్థులంతా ఆయన వెంట నడుస్తారని వారు తెలుగుదేశం పెద్దలకు వివరించడంతో గండిబాబ్జి డి.ఎన్.రెడ్డిని తమ పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా డి.ఎన్. రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు విశ్వసనీయమైన సేవ చేయగలిగితేనే రాజకీయాలలో ఉండాలని, తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టో తనకు నచ్చిందని, ఆ పార్టీ గెలిచి అధికారంలోకి వచ్చాక మ్యానిఫెస్టోలోని వాగ్దానాలన్ని ప్రజలకు అందించేందుకు తాను కృషి చేస్తానని, వృద్ధులందరికీ పెన్షన్ లభించేలా, మిగిలిపోయిన దివ్యాంగులకు, ఇతర రకాల అర్హులకు పెన్షన్లు లభించేందుకు ప్రభుత్వానికి, వారికి మధ్య వారధిగా పనిచేస్తానని, కార్మిక లోకానికి అన్నిరకాల ప్రయోజనాలు సిద్ధించేలా ప్రభుత్వంతో చర్చించి ఫలితాలు సాధిస్తానని తెలిపారు. రెడ్డి కులస్థుల్లో కూడా ఉత్తరాంధ్ర జిల్లాల్లో వేలాది మంది పేదలు ఉన్నారని, వారికి ప్రభుత్వం నుండి లభించవలసిన చట్టబద్ధమైన ప్రయోజనాలు లభించేందుకు కృషి చేస్తానని, లంచగొండితనానికి, దౌర్జన్యాలకు, అన్యాయాలకు, అక్రమాలకు చోటులేని చంద్రబాబు పాలన ప్రజలకు సంతోషం కలిగించేలా చూపిస్తానని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో 53 వ వార్డు సీనియర్ నాయకురాలు ఇప్రపు మంగమ్మ మరియు పార్టీలో పలువురు మహిళలు జాయిన్ అయ్యారు.

## ఆర్వోలు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ఆర్వోలు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని.. ప్రధాన భూమిక పోషించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. సంయమనం.. సమయస్ఫూర్తి పాటిస్తూ ఎన్నికలను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఏ చిన్న తప్పు జరిగినా ఉపేక్షించేది లేదని.. అన్నింటికీ వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఎన్నికల సన్నద్ధతపై ఆయా నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పలు అంశాలపై ఆర్వోలకు దిశానిర్దేశం చేశారు. సెక్టోరల్, రూట్ అధికారులతో సమన్వయం వహించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద కనీస వసతులు కల్పించాలని, పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. చిన్నపాటి తప్పు కూడా జరగడానికి వీలు లేదని స్పష్టం

(మిగతా 2లో)

## రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం తథ్యం!... రాజ్యసభ బిజెపి సభ్యుడు జీవీఎల్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మన రాష్ట్రంలో కూడా ఎన్డీయే సారధ్యంలోని డబుల్ ఇంజిన్ సర్కారే ఏర్పాటవుతుందని రాజ్యసభ బిజెపి సభ్యుడు జీవీఎల్ నరసింహా రావు జోష్యం చెప్పారు. మంగళవారం లాసన్స్ బే కాలనీ నగర బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ధర్మవరంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన పర్యటనతోను, ప్రధానమంత్రి రాజమండ్రి మరియు అనకాపల్లిల్లో చేసిన పర్యటనలకు వచ్చిన ప్రజా స్పందనల వల్ల రాష్ట్రంలో కూడా ఎన్డీయే ఆధ్వర్యంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు ఖాయమైందన్నారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో అవినీతి మచ్చ అంటని రాజకీయ నేత నరేంద్రమోడీ అని అన్నారు. గత 10 సంవత్సరాల పాలనలో ఎక్కడా ఎటువంటి అవినీతి లేకుండా దేశ ప్రగతికి తోడ్పడ్డారని కొనియాడారు. రాష్ట్రంలో జరిగిన ఇసుక మాఫియా, మద్యం మాఫియా, భూ మాఫియాల గురించి అనకాపల్లిలో మోడీ చేసిన విమర్శలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వాటిని కేద్రంలోని బీజేపీ సర్కారు మీదకే నెట్టడం గర్హనీయమన్నారు. అత్యంత పారదర్శకంగా పాలించిన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని విమర్శించడానికి కాంగ్రెస్ సహితం వెనుకాడుతోందని, అటువంటప్పుడు పిల్ల కాంగ్రెస్ అయిన వైఎస్ఆర్సిపి తమపై విమర్శలు చేయడం బాధ్యతా రాహిత్య మన్నారు. గతంలో

(మిగతా 2లో)




## యువతరాన్ని ఆకట్టుకుంటున్న జై భారత్ నేత లక్ష్మీనారాయణ









**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థులకు జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ప్రచారం ఇబ్బందికరంగా మారింది. తొలుత ఇరువురు అభ్యర్థులు ఆయనను ఒక ఇండిపెండెంట్ సామాన్య అభ్యర్థిగా భావించి నవ్వుకున్నారు. తీరా యువతరం అంతా లక్ష్మీనారాయణ మాటలకు ప్రభావితం అవుతూ వారంత వారుగా ఆయనతో కలిసి ప్రచారంలో పాల్గొనడం నియోజకవర్గంలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. వైసీపీ నాయకుడు కె.కె.రాజు గత ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ ప్రజల్లో మాత్రం నిరంతరం కొనసాగుతూ, అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ అధికార ప్రతినిధిగా కొనసాగారు. ఎవ్వరు వెళ్లినా వారిని ఆదరించి వీలైనంతవరకు సహాయం చేస్తారనే పేరుతెచ్చుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం ప్రాంతానికి చెందిన కె.కన్నప్పరాజు విశాఖపట్నంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రారంభించి కె.కె.రాజుగా అందరికీ పరిచితులయ్యారు. జగన్‌పై ఉన్న అభిమానంతో వైసీపీలో చేరి ఆస్థులన్ని పోగొట్టుకున్నారు. అయినప్పటికీ ఆయన జగన్‌తో సన్నిహిత సంబంధాలు మాత్రం కొనసాగిస్తూ పార్టీకి వీర విధేయుడుగా ఉంటూ ఎలాగైనా విశాఖ ఉత్తర నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా గెలవాలని పట్టుదలగా కృషి చేస్తున్నారు. పార్టీ అధినాయకత్వం కూడా కె.కె.రాజుకు ఆర్థికంగాను, సామాజికంగాను ఇతర రకాలుగాను పూర్తి మద్దతునిచ్చి ఆయన్ను గెలిపించాలనే పట్టుదలతో కృషి చేస్తోంది.

ఇక ఉత్తర నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడుగా ఆ ప్రాంత ప్రజలకు అత్యంత ఆప్తుడుగా పేరుతెచ్చుకున్న పెనుమత్స విష్ణుకుమార్ రాజు చిన్నతనం నుండి విశాఖ నగరంలోనే ఉంటూ వివిధ రకాల వ్యాపారాలు చేస్తూ కోట్లకు పడగలెత్తారు. మంచితనానికి మారుపేరుగా విష్ణుకుమార్ రాజు తనని ఆశ్రయించిన వారందరి వద్ద పేరుతెచ్చుకున్నారు. గడచిన ఐదేళ్లలోను ఆయన పదవిలో లేనప్పటికీ ప్రజలకు మాత్రం దూరం కాలేదు. ఆయనకంటే అధికంగా వారి కుమార్తె బీజేపీ పార్టీ తరపున, తండ్రి తరపున ప్రజాసేవలో పూర్తిగా నిమగ్నమయ్యారు. దాదాపు నియోజకవర్గంలోని ప్రజలందరికీ ఆమె సుపరిచితులుగా పేరుగాంచారు. ప్రస్తుత ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం, జనసేన పార్టీల మద్దతుతో బీజేపీ అభ్యర్థిగా విష్ణుకుమార్ రాజు మళ్లీ పోటీలో దిగారు. ఇంతవరకు శాసనసభ్యుడిగా ఉన్న గంటా శ్రీనివాసరావు ఈ ప్రాంతంపై ఎటువంటి ఆసక్తిని కనబర్చకుండా ప్రజలకు తమ ఎమ్మెల్యే ఎవరో తెలియనట్లుగా ప్రవర్తించడం వలన ఉత్తర నియోజకవర్గ ప్రాంతంలో తెలుగుదేశం చాలామట్టుకు పట్టును కోల్పోయింది. అలాగే జనసేన నేతలెవరూ కూడా ఇక్కడ ప్రజలకు అందుబాటులో లేకపోవడం వలన ఆ పార్టీ ప్రభావం కూడా పెద్దగా లేదు. కానీ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను, అరాచకాలను ప్రస్తావిస్తూ విష్ణుకుమార్ రాజు అనుచరులు ప్రజలలో వైసీపీ అంటే భయం పుట్టేటట్లుగా ప్రచారం చేస్తున్నారు.

ఇక మరొక ప్రధాన అభ్యర్థి సీబీఐ పూర్వపు జాయింట్ డైరెక్టర్, జైభారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడుగా వి.వి. లక్ష్మీనారాయణ వినూత్న శైలిలో ఇక్కడ ప్రచారం చేస్తున్నారు. నామినేషన్ వేయడానికి ముందే ఆయన ఒక గూగుల్ ఫారం విడుదల చేశారు. ఈ ఫారం ద్వారా నియోజకవర్గంలోని వివిధ రకాల ఉద్యోగులు, విద్యార్థులు తమతమ అభిప్రాయాలను బాహాటంగానే వ్యక్తం చేశారు. సుమారు 60వేల మంది లక్ష్మీనారాయణ గూగుల్ ఫారంకు బదులు ఇవ్వడం ఆయనకు కొండంతబలాన్ని చేకూరుస్తోంది. ఒక మాజీ ఐపీఎస్ అధికారి, ఎంతో ప్రభావశాలి అయిన వై.ఎస్. జగన్మోహన రెడ్డిని అరెస్టు చేసి జైలుకు పంపించిన ధైర్యవంతుడుగా తెలుగు రాష్ట్రాల్లో విశేషమైన పేరుప్రఖ్యాతలు గడించిన జేడీ లక్ష్మీనారాయణ 2019 ఎన్నికల్లోనే విశాఖ లోక్‌సభ అభ్యర్థిగా జనసేన తరపున పోటీ చేసి 2లక్షల 98వేల ఓట్లు సాధించి అందరిని ఆశ్చర్చపరిచారు. అంతేకాకుండా డబ్బు తీసుకోకుండా, ప్రలోభాలకు లొంగకుండా దాదాపు 3లక్షల మంది ఓటువేసే బుధజనులు విశాఖ నగరంలో ఉన్నారని ఈ ఎన్నికల ద్వారా నగర ఖ్యాతిని ఆయన నిరూపించారు. ఇప్పుడు గతంలో ఆయనకు ఓటు వేసిన వారిలో చాలామంది ప్రత్యక్షంగా ఆయనను కలిసి తమ మద్దతును తెలియజేస్తున్నారు. ఆ నియోజకవర్గ పరిధిలో ఓట్లు లేనివారు కూడా వచ్చి అక్కడ ఓట్లు గల తమ బంధువులను, స్నేహితులను ప్రభావితం చేస్తున్నారు. ముక్కోణ పోటీలో ఒక సామాజికవర్గం కూడా ఆయనకు తీవ్రమైన మద్దతును బహిరంగంగానే ప్రదర్శిస్తోంది.

ఈ నేపథ్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎన్నిక నగరం మొత్తంమీద్మద వేడి పుట్టిస్తోంది. అనేకచోట్ల గెలుపు నాదేననే ధీమాతో అభ్యర్థులు ఉండగా ఉత్తర నియోజకవర్గంలో మాత్రం ప్రధాన పార్టీల అభ్యర్థులు మరింతబలం కూడగట్టుకోవడానికి స్టార్ కాంపైనర్లను ఆహ్వానిస్తున్నారు. విష్ణుకుమార్ రాజు తరపున బుధవారం నాడు రాజ్యసభ పూర్వ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. బ్రాహ్మణులలోను, తూర్పు కాపులలోను ఆయన మాటకు బలమైన పట్టు ఉంది. ఈ ఓటర్లు ఖచ్చితంగా ఆయన అభ్యర్థనను మన్నిస్తే విష్ణుకుమార్ రాజు గెలుపు దాదాపుగా ఖాయమైనట్లే. అలాకాకుండా పార్టీల ప్రలోభాలకు, నాయకుల వాగ్దానాలకు లొంగకుండా ఒక ధీటైన మాజీ ఉన్నతాధికారిణి తమ ప్రతినిధిగా ఎన్నుకొని నియోజకవర్గ ఓటర్ల విజ్ఞతను ప్రదర్శించాలని కనీసం 50వేల మంది భావిస్తే లక్ష్మీనారాయణ గెలుపు ఖాయం. వైసీపీ పార్టీ అధిష్ఠాన ప్రయో గాలకు వాలంటీర్ల ద్వారాను, ఐ ప్యాడ్ ద్వారాను, జగన్ వాగ్దానాల మరియు నవరత్నాల ద్వారాను ప్రజలు మళ్లీ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలనుకుంటే కె.కె.రాజు శాసనసభలో అడుగుపెడతారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### ఓటమి భయంతో మరింతగా మత విద్వేషం : ప్రధాని మోడీ

ప్రారంభానికి ముందు వరకు 400సీట్లు అంటూ పాట పాడిన ప్రధాని.. మొదటి దశ తర్వాత దళితులు, గిరిజనులు, ఒబిసిల రిజర్వేషన్లను కాంగ్రెస్ దోచుకోకూడదంటే 400 సీట్లను దాటాలని అన్నారు. కాంగ్రెస్ అబద్దాలు ప్రచారం చేస్తోందని .. 2019 నుండి 2024 వరకు ఎన్‌డిఎ ప్రభుత్వానికి పార్లమెంటులో 400 సీట్లు ఉన్నాయని తెలియదా అని అన్నారు. కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని తిరిగి తీసుకువచ్చి, ఇబ్బందులు సృష్టించకుండా ఉండాలంటే, అయోధ్యలోని రామమందిరానికి బాబ్రీ తాళం వేయకుండా ఉండాలంటే తమకు 400 సీట్లు కావాలని అన్నారు.

భారతదేశం ప్రస్తుతం చరిత్రలో కీలకమైన దశలో ఉందని, 'ఓటు జీహాద్' కావాలా లేదా 'రామరాజ్యమా' నిర్ణయించుకోవాలని మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడారు. పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు జీహాద్ అంటూ భారత్‌ను బెదిరిస్తున్నారని, ఇక్కడ కాంగ్రెస్ నిర్దిష్ట మతానికి చెందిన ప్రజలను ఏకం చేసి మోడీకి వ్యతిరేకంగా జీహాద్‌కు ఓటు వేయాలని కోరుకుంటుందని మైనారిటీలపై విషంకక్కారు.

నిరాశ, నిస్పృహలతో కాంగ్రెస్ ఏ స్థాయికి దిగజారిపోయిందో ఆలోచించండి. ఓట్ ఫర్ జీహాద్ మీకు ఆమోదయోగ్యమా?. ప్రజాస్వామ్యంలో దీన్ని అనుమతించవచ్చా?. భారత రాజ్యాంగం ఇటువంటి జీహాద్‌ను అనుమతిస్తుందా? అని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ కుట్ర ఎంత ప్రమాదకరమైనదో అర్థం చేసుకోవాలంటే, పార్టీని వీడిన నేతల మాట వినాలని ప్రధాని అన్నారు. రామమందిరానికి వెళ్లినందుకు తనను తీవ్రంగా హింసించారని, అందుకే ఓ మహిళ కాంగ్రెస్‌ను వీడాల్సి వచ్చిందని మహిళ చెప్పారని అన్నారు. కాంగ్రెస్‌లో ముస్లింలీగ్, ఉగ్రవాదులు నిండిపోయారని మరో వ్యక్తి చెప్పారని అన్నారు. షాబానో కేసులో సుప్రీంకోర్టు తీర్పును రాజీవ్ గాంధీ తోసిపుచ్చినట్లే, రామమందిరంపై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ షాజాదా (రాహుల్ గాంధీ) భావిస్తున్నారని మరో వ్యక్తి చెప్పారని అన్నారు. ఇవి ఎవరూ చెప్పిన దాఖలాల్లేవు. బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ వాట్సప్ ఫ్యాక్టరీల్లో పుట్టినవేనని విశ్లేషకుల అభిప్రాయం.

రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) అధ్యక్షుడు లాలూయాదవ్‌పై కూడా దాడి చేశారు. పశుదాణా కుంభకోణంలో జైలుపాలైన నేత ముస్లింలు రిజర్వేషన్లు పొందాలని, మొత్తం రిజర్వేషన్లు ముస్లింలకే చెందాలని అంటున్నారని అన్నారు.

### ఆర్వోలు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

చేశారు. నిర్లక్ష్యం.. నిర్లిప్తత కుదరదని జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశంపైనా క్షుణ్ణంగా అవగాహన పెంచుకోవాలని, నిబంధనలు తు.చ. పాటించాలని సూచించారు. పోలింగ్ కేంద్రం లోపల, బయట కనీస వసతులు కల్పించాలన్నారు. క్యూ లైన్ల వద్ద ఎండ తగలకుండా షామియానాలు ఏర్పాటు చేయాలని, తాగునీరు సమకూర్చాలని చెప్పారు. వృద్ధులు, వికలాంగులకు సహాయం అందించేలా ఎన్.ఎస్.ఎస్., ఎన్.సి.సి వాలంటీర్లను అందుబాటులో ఉంచుకోవాలని, వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అటు ఓటర్ల నుంచి గానీ, విధులు నిర్వహించే సిబ్బంది నుంచి కానీ ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని, ఆ మేరకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని కోణాల్లో ఆలోచించి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ, ఈవీఎంల తరలింపు తదితర అంశాలపై సూచనలు చేసిన ఆయన సాంకేతిక పరమైన ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఓటర్ స్లిప్పులను నిర్ణీత సమయంలో అందజేయాలని చెప్పారు.

పోలింగ్ రోజున ఓటర్లకు సహాయం అందించే విధంగా హెల్ప్ డెస్కును ఏర్పాటు చేయాలని, అందులో బీఎల్వోను అందుబాటులో ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. అక్కడే ఏఎన్ం కూడా ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రం వెలుపలా పోటీ చేసే అభ్యర్థులతో కూడిన పోస్టర్, ఓటరు గైడ్ పత్రాలను గోడకు అతికించాలని సూచించారు. విధులకు హాజరయ్యే వారికి తాగునీరు, అల్పాహారం, భోజనాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్వోలు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. క్యూ లైన్లలో ఓటర్ల సంఖ్య ఎక్కువైతే ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సరిపడా పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. క్లిష్టతరమైన పోలింగ్ కేంద్రాల వద్ద లోపల, బయట కూడా వెబ్ కాస్టింగ్ పెట్టాలని, సరిపడా లైటింగ్ ఉండేలా చూసుకోవాలన్నారు. రిసెప్షన్ సెంటర్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని నొక్కి వక్కానించారు. సాక్షం యాప్ ద్వారా సంప్రదించిన వృద్ధులు, వికలాంగులకు వీల్ చైర్ ఏర్పాటు చేయాలని, వాలంటీర్ను కేటాయించాలని చెప్పారు.

**పోలింగ్ రోజున, ముందు రోజు ప్రకటనలకు అనుమతి తప్పనిసరి**

పోలింగ్ ప్రక్రియకు 48 గంటల ముందుగానే సైలెంట్ పిరియడ్ అమల్లోకి వస్తుందని ఎలాంటి ప్రచారాలు నిర్వహించకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయా రిటర్నింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలక్ట్రానిక్ మీడియా ప్రచారం కూడా సైలెంట్ పరియడ్ లో భాగంగా నిలిచిపోతుందని స్పష్టం చేశారు. అయితే పోలింగ్ రోజు, పోలింగ్ కు ముందు రోజున పత్రికల్లో ప్రచురించాలనుకునే ప్రకటనలకు తప్పకుండా ఎంసీఎంసీ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఆర్వోలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ పలు అంశాలపై ఆర్వోలకు సూచనలు చేశారు.

సమావేశంలో ఎంసీసీ నోడల్ అధికారి సీఎం సాయికాంత్ వర్మ, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి కె.ఎస్. విశ్వనాథన్ వివిధ నియోజకవర్గాల ఆర్వోలు, ఏఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం తథ్యం!... రాజ్యసభ బిజెపి సభ్యుడు జివీఎల్

కేంద్రంలో తమకు 303 లోక్ సభ స్థానాలు వచ్చినప్పటికీ ఆంధ్ర ప్రదేశ్ నుంచి లోక్సభ ప్రాతినిధ్యం లేకపోవడం తమకు అత్యంత బాధాకర మన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో మాత్రం రాష్ట్రం నుంచి ఎన్డీయే కు మంచి ప్రాతినిధ్యం లభించ నుందన్నారు. ఇంతవరకు జరిగిన వికసిత భారత్ లానే ఇక నుంచి వికసిత ఆంధ్ర ప్రదేశ్ కూడా సాకారం కానుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ విలేఖరుల సమావేమేశంలో నగర బీజేపీ నాయకులు వంశీ యాదవ్, సేనాపతి మహేష్, కరణంరెడ్డి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

### 20వ వార్డు వైఎస్ఆర్సిపి గడపగడప కార్యక్రమం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈరోజు 20వ వార్డు వైఎస్ఆర్సిపి లాసన్స్ బే . గడపగడప ప్రచారం లో అసెంబ్లీ అభ్యర్థి. ఎం వివి సత్యనారాయణ గారు. అలాగే పార్లమెంట్ సభ్యులు బొత్స ఝాన్సీ గారు రెండు ఓట్లు కూడా ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 20వ వార్డు ప్రెసిడెంట్ మద్ది పోలిరెడ్డి గారు. వెంకటేశ్వర స్వామి చైర్ పర్సన్. పండరీబాయి, రమాదేవి, బుజ్జి కార్యక్రమంలో పాల్గొన్నారు.

### సంక్షేమ ప్రభుత్వాన్ని భారీ మెజార్టీతో గెలిపిద్దాం-వైసీపీ

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి యువి రమణమూర్తి రాజు ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొంటూ తనతో పాటుగా క్యాడర్ లో కూడా జోష్ పెంచారు.బుధవారం నాడు యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో సాయంత్రం 6 నుంచి రాత్రి 9వరకు రామ్ నగర్ కాలనీ,పెదపల్లి, కొక్కిరా పల్లి,జంపపాలెం,సోమలింగపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని చేపడుతూ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ముందు పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూసిన జగన్ మోహన్ రెడ్డి ప్రజల కష్టాలు తీర్చేందుకై నవరత్నాల పథకాలతో మ్యానిఫెస్టోను రూపొందించి 95 శాతం మ్యానిఫెస్టోను అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి అని కొనియాడారు.అనకాపల్లి పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేస్తున్న బూడి ముత్యాలనాయుడును,అసెంబ్లీ అభ్యర్థిగా ఆయనను ఈవిఎం ప్యాడ్ లో 2వ నెంబర్ పై ఉన్న ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### ఆనంద్ ని గెలిపిస్తే ఐదేళ్లు మీతోనే ఉంటారు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మీ పిల్లలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కావాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని యలమంచిలి మున్సిపల్ చైర్మన్ విశాఖ డైరీ డైరెక్టర్ పిల్లా రమా కుమారి అన్నారు. జీవీఎంసీ 62వ వార్డు కార్పొరేటర్ పల్లా లక్ష్మణరావు ఆధ్వర్యంలో దుర్గా నగర్ లో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రమా కుమారికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఒక్కసారి ఆనంద్ కుమార్ ను ఎమ్మెల్యేగా గెలిపించి అవకాశం కల్పిస్తే ఐదు సంవత్సరముల పాటు మీకు సేవలు అందిస్తారని తెలిపారు .వైసీపీ నాయకులు గాని ,కార్యకర్తలు గాని, ప్రజలకు పార్టీలకతీతంగా ఆనంద్ సేవలు అందిస్తారని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ ను ,విశాఖ వైసిపి ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మికి తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు .ఈ కార్యక్రమంలో 62వ వార్డు అధ్యక్షులు బిశెట్టి గణేష్ ,వైసిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

| | |
|---|---|
| **పంచాంగం** | గురువారం 09-05-2024<br>క్రోధి నామ సంవత్సరము<br>ఉత్తరాయణం, వసంతరుతువు<br>వైశాఖమాసం |
| తిథి | : బ. అమావాస్య ఉ. 08.52 తదుపరి పాడ్యమి |
| నక్షత్రం | : కృత్తిక ప. 02.11 |
| వర్జ్యం | : రా. 01.42 ల 03.14 |

### 23వ వార్డుకు చెందిన వైకాపా జిల్లా కార్యదర్శి అచ్చి రమేష్ రెడ్డి మరియు 100మంది తెలుగుదేశం, జనసేన పార్టీలో చేరిక



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈరోజు విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో గల జీవీఎంసీ 23వ వార్డులో ఎన్నికల ప్రచారం ఉమ్మడి అభ్యర్థి వెలగపూడి రామకృష్ణ బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట్రావు గారు చేతుల మీదుగా వైకాపా జిల్లా కార్యదర్శి అచ్చి రమేష్ రెడ్డి ఉమా, వందమందితో తెలుగుదేశం పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి వైకాపాలో కొనసాగిన తగిన ప్రాధాన్యత లేదని కచ్చితంగా తెలుగుదేశం పార్టీ గెలుపుకు పనిచేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో వెలగపూడి ప్రతాప్, 23 15వ వార్డుల నాయకులు కార్యకర్తలు జనసేన టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్




కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను దృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీపీఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

# విశాఖ సమాచారమ్

గురువారం 09-05-2024


## 100 సంవత్సరాల క్రితం బ్రిటీష్ ప్రభుత్వం

ఏకంగా 2,300 సాయుధ పోలీసులను మోహరించి మన్యం అణువణునా గాలించినా శూన్యం.

అల్లూరి సేనను పట్టుకోవడం కోసం అప్పట్లోనే సుమారు 40 లక్షలు ఖర్చుచేయడం.

గెరిల్లా యుద్ధంతో బ్రిటీష్ వారికి రెండేళ్లు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న అల్లూరి జాడ కాదు కదా కనీసం నీడ ను కూడా తాకలేకపోవడం.

అల్లూరి జాడ తెలియచేస్తే 10,000 బహుమానం ప్రకటించినా నిరాశే

చివరకు సుమారు 90 గిరిజన గ్రామాలను తగలపెట్టి నామరూపాలు లేకుండా చేస్తామని బెదిరించి ... చర్చల కోసమని పిలిచి ... నిరాయుధుడ్ని చేసి ... అల్లూరి ని అతి కిరాతకంగా హతమార్చడం ... బ్రిటీష్ పిరికితనాన్ని ... అల్లూరి వీరత్వాన్ని తెలియచేస్తుంది.

1924 సంవత్సరం మే నెల 7 వ తేది

భారత స్వాతంత్రోద్యమం లో ఒక ధ్రువ తార నేలకొరిగిన రోజు.

రూథర్ ఫోర్డ్ క్రూరత్వానికి ఒక రాజయోగి శౌర్యాన్ని బలిగొన్న రోజు, ఓ కర్మయోధుడి కరచాలనం కోసం మేజర్ గుడాల్ చేయిచాచినా రామరాజు నిరాకరించిన రోజు.

చావు కావాలా ? క్షమాభిక్ష కావాలా ? అని అడిగినప్పుడు చావునే కోరుకుని 'మరణం లో కూడా రణాన్ని' రుచిచూపించిన రోజు,

- మేజర్ గుడాల్ రివాల్వర్ నుండి తుపాకీ గుండ్లు తన గుండెల్ని చీలుస్తున్నా ఆ గొంతు "వందేమాతరం" అంటూ ఎలుగెత్తిన రోజు.

- భరత మాత కీర్తి కిరీటంలో చేరిన మరో విప్లవ స్ఫూర్తి శ్రీ అల్లూరి సీతారామ రాజు.

27 ఏళ్ల వయసులో ... ఉదయించడం తప్ప అస్తమించడం తెలియని బ్రిటీష్ సామ్రాజ్యానికి పడమట దిక్కుని పరిచయం చేసిన మన్యం వీరుడు, విప్లవ జ్యోతి శ్రీ అల్లూరి సీతారామ రాజు గారు అస్తమించిన రోజు.

.. మే 7, 2024 ... శ్రీ అల్లూరి సీతారామ రాజు శతవర్ధంతి సందర్భంగా శ్రీ అల్లూరి కి ఇవే విప్లవాభివందనములు ... జోహార్లు.

"ఒక వీరుడి మరణం, శత యోధుల జననం" ... ఇటువంటి ఎంతో మంది త్యాగఫలం మనం ఈ రోజు అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యం. వారిని స్మరించుకోవడం మన కనీస ధర్మం. ఆ వీరుని పాదాలకు నమస్కరిస్తూ...


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

(1) ప్రకటన నెం. eT-West-WAT-09-2024, తేదీ: 01.05.2024

పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ జగదల్‌పూర్ వారి పరిధిలో మల్లిగురా (EX)- సిల్క్ జోరి (EX) సెక్షన్ మధ్యన సివిల్ జోనల్ పనులు 30.06.2025 కాలం ముగిసే వరకు నిర్వర్తించుట.

ప్రకటిత విలువ: ₹ 1,42,88,891.64, బయానా: ₹ 2,21,500/-.

(2) ప్రకటన నెం. eT-West-WAT-10-2024, తేదీ: 01.05.2024

పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ కిరండుల్ వారి పరిధిలో సిల్క్ జోరి (IN)- కిరండుల్ (IN) సెక్షన్ మధ్యన సివిల్ జోనల్ పనులు 30.06.2025 కాలం ముగిసే వరకు నిర్వర్తించుట.

ప్రకటిత విలువ: ₹ 1,42,42,781.07, బయానా: ₹ 2,21,200/-.

పని పూర్తి చేయు కాలం: 30.06.2025 కాలం ముగిసే వరకు (రెండు టెండర్లు కొరకు)

టెండరు ముగింపు తేదీ & సమయం: 23.05.2024న 1500 గంటలు (రెండు టెండర్లు కొరకు).

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. ఇట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి. పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైనా మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహాయీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-92/P/24-25


## ఏ బి వేంకటేశ్వర రావు ని రెండవ సారి సస్పెన్షన్ చట్ట విరుద్ధం:



2020న రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన ఛార్జ్ షీట్ ఆధారంగా ఏపీ కేడర్‌కు చెందిన 1989 బ్యాచ్ ఐపీఎస్ అధికారి వెంకటేశ్వరరావు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావును రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

ఏబీ వెంకటేశ్వరరావును ఎందుకు సస్పెండ్ చేశారు.

ఇజ్రాయెల్‌కు చెందిన ఓ సంస్థ నుంచి నిఘా పరికరాల కొనుగోలులో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ వెంకటేశ్వరరావును ప్రభుత్వం సస్పెండ్ చేసింది, ఈ ఏడాది ఏప్రిల్‌లో ఆయన సస్పెన్షన్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది.

సుప్రీం కోర్టు చెప్పిన తర్వాత కుడా ఇలా చేయడం ముమ్మాటికి చట్ట విరుద్ధమే మరియు ఉద్యోగిని వేదించడమే.రెండవ సారి సస్పెండ్ చేయడాన్ని క్యాట్‌లో సవాలు చేసిన ఏబి వేంకటేశ్వర రావు.అతన్ని సర్వీస్‌లో తీసుకొని రావాల్సిన ఎరియర్స్ అన్నీ ఇవ్వవలసిందిగా క్యాట్ ఆదేశం.

వివరాలు లోకి వెళితే డిసెంబర్ 18,

## 81 వ వార్డులో దూసుకుపోతున్న వైసిపి ఎన్నికల ప్రచారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఎనభై ఒకటవ వార్డుకార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య వార్డు ఇన్చార్జి పీలా రాంబాబు లు ఎలక్షన్ దగ్గరవుతున్న కొద్దీ వైసీపీ అభ్యర్థుల గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. అసెంబ్లీ అభ్యర్థి మలసాల భరత్ ను పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడును ఫ్యాను గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని మరలా జగనన్న ప్రభుత్వం ఏర్పడితే తద్వారా ప్రజలకు మరింత మంచి చేకూరుతుందని యువతకు ఉపాధి ఏర్పడుతుందని చెబుతూ వైఎస్సార్సీపీ గెలుపే లక్ష్యంగా ప్రచారం సాగిస్తున్నారు ఈ సందర్భంగా పీలా రాంబాబు మాట్లాడుతూ వైసిపి పట్ల వైసిపి పట్ల ప్రజలనుండి విశేష స్పందన లభిస్తుందని ప్రతి ఒక్కరూ వైఎస్సార్సీపీ గెలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో పీలా శ్యామ్, పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ల నాగేశ్వర రావు పార్టీ నాయకులు మోహన్, నాయుడు, సంతోష్, మురళీ, రమేష్, నర్సింగరావు మరియు వైఎస్సార్సీపీ కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

## ఓటర్లను మభ్యపెట్టడం దుర్మార్గం : జేడి లక్ష్మినారాయణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పోస్టల్ బ్యాలెట్ ఓటర్ ల యొక్క పూర్తి వివరాలు ఒక అధికార పార్టీకి చెందిన అభ్యర్థులకు మాత్రమే ఆర్ వో అందించడం దుర్మార్గపు చర్య అని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని స్పష్టంగా అర్థం అవుతుందని జై భారత్ పార్టీ అధ్యక్షులు విశాఖ ఉత్తర నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి జేడీ లక్ష్మీనారాయణ అన్నారు మిగిలిన పార్టీల అభ్యర్థులకు అదే వివరాలను ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని స్వయంగా అభ్యర్థి అడిగినా కూడా పూర్తి సమాచారం ఇస్తామని చెప్పి అనేక కారణాలు చెప్పి సమాచారం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఏయూ క్యాంపస్ లో పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు బార్లు తీరారు అదే సమయంలో పోలింగ్ బూత్ ను సందర్శించిన జెడి అక్కడి ఓటర్లు కలిసి కొన్ని వాస్తవాలు తెలుసుకొని షాక్ కు గురయ్యారు అక్కడ ఓటర్లు సమాచారం ప్రకారం 7670 807307 అనే నెంబర్ నుండి ఫోన్ చేసి మీరు ఓటు కేకే రాజు వేశారా? ఒకవేళ వేయకపోతే కేకే రాజుకి ఓటు వేయాలని ఓటర్లు మభ్య పెడుతున్నారని వారు వాపోతున్నారు కొంతమంది ఓటర్లు ఓటు వేసేటప్పుడు ఫోటో తీసి అధికార పార్టీ కార్యకర్తలకు పంపగా ఆ ఓటర్ కు ఫోన్ ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ చేస్తున్నారని తెలియ వచ్చింది.

ఈ విషయాలపై జేడీ లక్ష్మీనారాయణ ఎలక్షన్ కమిషనర్ ముఖేష్ కుమార్ మీనా కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఆయన వెంటనే తగు చర్యలు తీసుకుంటూ పోలింగ్ బూత్ లోకి సెల్ ఫోన్ అనుమతిని నిరాకరించారు ఎట్టి పరిస్థితులలోనూ ఓటర్లు సెల్ ఫోన్ ను పోలింగ్ బూత్ లోకి తీసుకు రానివ్వకూడదని ఆదేశాలు ఇచ్చారు. ఈ విధంగా అధికార పార్టీ ప్రభుత్వ అధికారులు సహాయంతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు జేడీ ఆరోపించారు.

## ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని ఎన్నికల ప్రత్యేక అధికారికి వినతి పత్రం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా అనకాపల్లి పార్లమెంట్ లో ఉన్న అన్ని నియోజకవర్గాలలో సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాలలో నర్సీపట్నం (86), పాయకరావుపేట (63), చోడవరం (39), మాడుగుల (60) ఈ ప్రత్యేక పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరిగే వేళ ప్రత్యేక భద్రత సిబ్బందిని కల్పించి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఎటువంటి అరాచకాలకు, కూడా దుశ్చర్యలకు పాలపడకుండా ఓటర్లు స్వచ్ఛందంగా తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకునేలాగా ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు ఎన్నికల పరిశీలకులు ప్రత్యేక అధికారి మోహన్ దహికర్ కి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కొట్ని బాలాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ మేనిఫెస్టో కొత్త సీసాలో పాత సారా - గంటా శ్రీనివాసరావు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలనూ నెరవేర్చకుండా మరలా విడుదల చేసిన మేనిఫెస్టో కొత్త సీసాలో పాత సారా వంటిదని భీమిలి నియోజక వర్గ కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎంవీపీ కోలనీ లో గల గంటా నివాసం లో బుధవారం ఆయన భీమిలి అభివృద్ధి పై మేనిఫెస్టో ను విడుదల చేసారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ 2019లో ఒక్క ఛాన్స్ అంటూ అధికారం లోకి వచ్చిన జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి ఏమి చేసారని ప్రశ్నించారు. మరలా జగన్ పార్టీ రాష్ట్రం లో అధికారం లోకి వచ్చే పరిస్థితి లేదని అయన అన్నారు. కూటమి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడం ఖాయం అని ఆయన అన్నారు.

**భీమిలి మేనిఫెస్టో :** సింహాచలం పంచగ్రామాల సమస్య, భీమిలి, పద్మనాభం మండలాల్లో ఇనాం భూముల సమస్య పరిష్కారం, ఐటీ రాజధానిగా భీమిలి అభివృద్ధి, భీమిలి లో మినీ పోర్ట్ జెట్టి ఏర్పాటు, భీమిలి బీచ్ రోడ్ లో ఆరు వరసల రహదారి విస్తరణ, భీమిలి, తగరపువలస ల్లో యుజిడి కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు, తగరపువలస లో ఆర్టి సి కాంప్లెక్స్ నిర్మాణం, ఆనందపురం లో పూల మార్కెట్ ను ఆధునికరించడం, పద్మనాభం అనంత పద్మనాభ స్వామి దేవాలయం కు ఘాట్ రోడ్ విస్తరణ, పాంద్రంగి గోస్తనీ నది పై బ్రిడ్జి నిర్మాణం, మధురవాడ లో సమీకృత మాస్టర్ ప్లాన్ అమలు, భీమిలి లో అంతర్జాతీయ కన్వెన్సన్ కేంద్రం ఏర్పాటు,భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చాక భీమిలి సమాగ్రభివృద్ధి వంటివి తప్పక అమలు చేసి భీమిలి ని ఆదర్శ నియోజకవర్గం గా తీర్చి దిద్దుతానని ఆయన స్పష్టం చేసారు.ప్రభుత్వ పథకాలకు కోడ్ వర్తింపు అంటూ కూటమి పార్టీ ల ఫిర్యాదు వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బొత్స సత్యనారాయణ చేసిన విమర్శలు చేతగాని విమర్శలు అని ఆయన అన్నారు. కార్యక్రమం లో పార్టీ భీమిలి నియోజకవర్గ ఇంచార్జి కోరాడ రాజబాబు, కొయ్యప్రసాద్ రెడ్డి, జనసేన నేత శాఖరి శ్రీను, బీజేపీ భీమిలి ఇంచార్జి కె రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్ పోటీలకు చరణ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి వీరునాయుడు కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న బి బాల సాయి చరణ్ ఆంధ్ర యూనివర్సిటీ తరపున ఈనెల 20 నుండి 25వ తారీకు వరకు తమిళనాడులో నిర్వహించబోతున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ కు ఎంపికయ్యారు ఈ సందర్భంగా చరణ్ ను కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ అభినందించి జాతీయస్థాయిలో మరిన్ని పతకాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేష్, వైస్ ప్రిన్సిపల్ ఎస్ దయా మాధురి మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## మసక బారుతున్న ప్రతిష్ఠ ఆఖరిలో అయోమయం

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికలు కొద్దిరోజులే ఉండడం తో కొందరి అభ్యర్థుల ప్రతిష్ఠ మసక బారుతోంది. ఎన్నికల కోడ్ ప్రకటించిన సమయంలో ప్రత్యర్థి బలహీనంగా ఉండడంతో తమదే విజయం అని భావించి బరిలో దిగాక ప్రత్యర్థి బలం పుంజుకోవడంతో తమకు ఓటమి తప్పదేమో అనే భయంతో సదరు అభ్యర్థి అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. అనేక మందిని తన సహజశైలి లో మేనేజ్ చేసినా నాటి అక్రమాలన్నీ ఇప్పుడు తెరపైకి వస్తుండడంతో ఇప్పుడు బెంబేలెత్తి పోతున్నారు. పార్వతీపురం, సీతానగరం లలో పట్టు ఉన్నా బలిజిపేట లో తిరుగుబాటు ఓ రేంజ్ లో ఉండడంతో గెలుపు అంత సునాయాసం కాదని తేలింది. ప్రత్యర్థిని తక్కువ అంచనా వేయడం, తమ బలహీనతలు తెలుసుకోక పోవడం తో సదరు అభ్యర్థికి కంటి మీద కునుకు లేకుండా పోతోందని ఆయన చుట్టూ ఉండే భజన పరులు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఈ రెండు మూడు రోజుల్లో ఏదో ఒకటి చేసి గెలుపు అవకాశాలు మరింత పెంచుకోవాలని ఆయన ప్రయత్నిస్తున్నారు. నయానో,భయానో అవసరం అయితే బాగా ఖర్చు చేసి అయినా మసక బారిన ప్రతిష్ఠ పెంచుకోవాలని తాపత్రయ పడుతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి .

## 39 వార్డ్ కోటవీధి నుంచి జనసేన లోకి భారీ చేరికలు

### జై పవన్ కళ్యాణ్ నినాదాలతో పార్టీలో చేరిన యువకులు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు కూటమి దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోట వీధికి చెందిన ముఖ్యమైన యువ నేతలు జనసేన పార్టీలో చేరారు పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి జనసేన కొండగా వేసి సాగర స్వాగతం పలికారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వంశీకృష్ణ గారి విజయం కోసం కృషి చేస్తామని తెలిపారు పార్టీలో చేరిన వారిలో తిక్కాడ చంటి ఆధ్వర్యంలో స్వామి పైడ్రాజు ,అమర్నాథ్, అమ్మోరు, రాజు ,ముత్యాలు, భార్గవ్, దినేశ్, బ్రహ్మజీ, చందు ,లోకేష్ , ఈశు, అవినాష్, పవన్, హరి,వెంకటేష్ రోహిత్, సంయుక్త్, ధనుష్,రాజు తో పాటు పలువురు చేరారు. ఈ కార్యక్రమంలో తాతారావు , ప్రణీత్ , చందు పాల్గొన్నారు.

## ఏయు సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో కృష్ణా కళాశాల విద్యార్థుల ప్రతిభ



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర విశ్వ విద్యాలయం ప్రకటించిన డిగ్రీ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో స్థానిక చిట్టివలస వద్ద గల కృష్ణా డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కళాశాలకు చెందిన వి పైడిరాజు(బి ఎస్ సి కెమిస్ట్రీ) పది పాయింట్లకు గాను 8.60( భీమిలి మండలం లో ప్రథమ స్థానం), కె సింధు 8.45 పాయింట్లు సాధించారు. వారితో పాటు 30 మంది 8 పాయింట్లు,60 మంది 7పాయింట్లు సాధించి 99శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల చైర్మన్ బి నర్సింగరావు తెలిపారు. ఈ సందర్భం గాకళాశాల ఆవరణలో విద్యార్థులను పలువురు అభినందించారు.. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ జె సతీష్ కుమార్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏయు ఆ ఈట్ లో తగరపువలస విద్యార్థికి 3 వ ర్యాంక్

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇంజనీరింగ్ సెల్ఫ్ సపోర్టింగ్ విధానంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాల్లో స్థానిక తగరపువలస కు చెందిన గిడుతూరి మోహన్ సాయి సంపత్ 3 వ ర్యాంక్ సాధించాడు.రాష్ట్ర వ్యాప్తంగా గా మే 5 న 14 కేంద్రాలలో నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 4349 మంది విద్యార్థులు పరీక్షల కు హాజరు కాగా వారిలో 3952మంది ఉత్తీర్ణత సాధించారు. దీనికి సంబంధించి ఏయు లో ఉపకులపతి ఆచార్య ప్రసాద్ రెడ్డి ర్యాంక్ లను విడుదల చేసారు.

**పలువురు అభినందనలు :** తగరపువలస కు చెందిన గిడుతూరి మోహన్ సాయి సంపత్ 3 వ ర్యాంక్ సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసారు. ఇంతవరకు భీమిలి ప్రాంతం లో ఎవ్వరూ సాధించలేని ర్యాంక్ ను మోహన్ సాయి సాధించడం ఒక రికార్డ్ అని స్థానిక ఉపాధ్యాయులు, వ్యాపారులు, ప్రజలు అంటున్నారు ఈ సందర్భం గా పలువురు మోహన్ సాయి ఇంటికి వెళ్లి మోహన్ సాయి ని అతని తండ్రి పూర్ణ చంద్రరావు, పెద్ద నాన్న అప్పలరాజును అభినందించారు.

# వీటితో ముఖంపై మచ్చలు మాయం



ముఖంపై వచ్చే పిగ్మెంటేషన్‌కి, మచ్చలకి కారణాలు వెతికి చూస్తే హార్మోనల్ చేంజెస్ ఒకటిగా తెలుస్తుంది. హార్మోన్ల మార్పుల వల్ల ఆడవారిలో హార్మోన్ల ఇంబ్యాలెన్స్, ప్రెగ్నెన్సీలో వస్తుంది. ముఖ్యంగా పీసీఓఎస్, హైపోథైరాయిడ్, మెనోపాజ వంటి సమస్యలు వస్తాయి. ఈ కారణంగా ఇరిటేషన్, మొటిమలు, నల్ల మచ్చలు ఏర్పడతాయి. ఇవన్నీ కూడా స్కిన్‌ని అన్‌ఈవెన్‌గా కనిపించేలా చేస్తాయి. మెలనిన్ తగ్గడం వల్ల స్కిన్‌పై అనేక సమస్యలు వస్తాయి.

మెలనిన్ కారణంగా ట్యాన్ పెరిగిపోతుంది. పిగ్మంటేషన్, డార్క్ ప్యాచెస్, ఏజింగ్ లక్షణాలు కనిపిస్తాయి.

**ఇన్‌ఫ్లమేషన్:** ముఖంపై వచ్చే డార్క్ ప్యాచెస్‌కి ఇన్‌ఫ్లమేషన్ కూడా ఓ కారణమే. దీని వల్ల డార్క్ ప్యాచెస్ వచ్చి చూడ్డానికి మచ్చల్లా ఏర్పడతాయి. ఇది ఎగ్జిమా, మొటిమలకి కారణమవుతుంది.

నీరు తక్కువగా తీసుకోవడం కూడా చర్మ సమస్యలకి కారణమని చెప్పొచ్చు. నీరు సరిగ్గా తీసుకోకపోవడం వల్ల డార్క్ ప్యాచెస్ ఏర్పడతాయి. కాబట్టి ఏ సీజన్ అయినా నీరు ఎక్కువగా తీసుకోవడం అలవాటు చేసుకోండి. దీనివల్ల స్కిన్ హీల్ అవుతుంది.

కొన్నిసార్లు మనం తీసుకునే మందుల వల్ల కూడా చర్మ సమస్యలు కూడా వస్తాయి. ముఖ్యంగా డయాబెటిస్ వేసుకునే ట్యాబ్లెట్స్ మెలనిన్ ఉత్పత్తిపై ప్రభావం చూపిస్తుంది. దీని కారణంగా ముఖంపై పిగ్మంటేషన్, నల్ల మచ్చలు ఏర్పడతాయి.

ముఖంపై ఏర్పడే మచ్చలు తగ్గాలంటే ఫేషియల్ ఆయిల్ తీసుకుని మసాజ్ చేస్తుండాలి. రెగ్యులర్‌గా ఆయుర్వేదిక్ ఆయిల్ అయినా చందన్, కోకొనట్, కుంకుమాది తైలం వంటివాటిని తీసుకుని మసాజ్ చేయాలి. వీటి వల్ల చర్మంపై మచ్చలు తగ్గడమే కాకుండా చర్మం మెరుస్తుంది.

అదే విధంగా.. ఇంట్లోనూ కొన్ని పదార్థాలతోనూ చర్మాన్ని మెరిపించొచ్చు. లైకోపీన్ ఎక్కువగా ఉండే టమాటాని తీసుకుని వాటిని ఎండవల్ల కమిలిపోయిన చర్మంపై రుద్దడం వల్ల నల్లని మచ్చలు, పిగ్మంటేషన్ తగ్గి చర్మం మెరుస్తుంది. ఇది అప్లై చేశాక 20 నిమిషాల తర్వాత కడిగేయాలి.

**పసుపుతో ప్యాక్..** కొద్దిగా పసుపు తీసుకుని అందులో పెరుగు, శనగపిండి కలిపి థిక్ పేస్ట్‌లా చేయాలి. దీనిని ఫేస్‌ప్యాక్‌లా వేయాలి. ముఖానికి ప్యాక్ వేసి ఆరగానే గోరువెచ్చని నీటితో కడగాలి.

**పప్పు..** మైసూర్ పప్పుతో కూడా ప్యాక్ వేసుకోవడం వల్ల చర్మంపై ఉన్న మచ్చలు తగ్గుతాయి. దీనినే ఎర్ర కందిపప్పు అంటారు. ఇందుకోసం 50 గ్రాముల ఎర్ర కందిపప్పుని తీసుకుని నీటిలో పోసి నానబెట్టాలి. ఇప్పుడు దీనిని మెత్తని పేస్ట్‌లా చేసి ముఖంపై అప్లై చేయాలి. దీని వల్ల చర్మంపై ఉన్న నల్ల మచ్చల్ని తగ్గిస్తుంది.

**సన్‌స్క్రీన్..** అదే విధంగా రెగ్యులర్‌గా సన్‌స్క్రీన్ అప్లై చేయడం కూడా స్కిన్ డ్యామేజ్ నుంచి తప్పించేలా చేస్తుంది. దీనిని అప్లై చేయడం వల్ల ప్రమాదకరమైన యూవీ రేడియేషన్ తప్పించుకోవచ్చు. ఇందుకోసం పీఏ ప్రొటెక్షన్ ఉన్న సన్‌స్క్రీన్‌ని తీసుకుని రెగ్యులర్‌గా అప్లై చేస్తుంటే పిగ్మంటేషన్, ఎర్లీ ఏజింగ్, నల్లని మచ్చలకి కారణమయ్యే యూవీఏ కిరణాల నుంచి తప్పించుకోవచ్చు.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో కరివేపాకు తింటే ఆ సమస్యలన్నీ మటాష్



ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. ఈ తరుణంలో మనం మన ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే, మనం రోజుని ఆరోగ్యకరమైన రీతిలో ప్రారంభించాలి. ఇలాంటి పరిస్థితుల్లో ఉదయాన్నే కరివేపాకును నమలడం మంచి పద్ధతి.. అని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి దక్షిణ భారత వంటకంలో కరివేపాకు ఉండాల్సిందే.. కూర అయినా పప్పు, పచ్చడి ఇలా అన్నింటిని కరివేపాకు సహాయంతో తయారుచేస్తారు.. ఇది చాలా రుచిగా ఉంటుంది. ఇంకా వంట రుచిని మరింత పెంచుతుంది. అయితే, కరివేపాకులో ఎన్నో పోషకాలు దాగున్నాయి. అందుకే.. ప్రతిరోజూ ఉదయం పరగడుపున తాజా కరివేపాకులను నమిలి తింటే.. వారి ఆరోగ్యంపై సానుకూల ప్రభావం చూపుతుందని.. ఇది శరీరానికి చాలా మంచిదని చెబుతున్నారు.

ఉదయాన్నే ఖాళీ కడుపుతో కరివేపాకును నమలడం వల్ల కలిగే ప్రయోజనాలు

జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచుతుంది: కరివేపాకును ఖాళీ కడుపుతో నమలడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. ఉదయం పూట ఏమీ తినకుండా తిన్నప్పుడు జీర్ణ ఎంజైమ్‌లు ఉత్తేజితమై ప్రేగు కదలికలను సులభతరం చేస్తాయి. ఇది మలబద్ధకం నుంచి ఉపశమనం పొందడంలో మీకు సహాయపడుతుంది.

**మార్నింగ్ సిక్నెస్ నుంచి ఉపశమనం:** ఉదయం నిద్ర లేచిన తర్వాత చాలా మంది బలహీనత, తల తిరగడం, వాంతులు, వికారం లాంటి సమస్యలను ఎదుర్కొంటారు. అటువంటి లక్షణాలతో బాధపడుతున్న వారు.. కొన్ని కరివేపాకు ఆకులను నమిలితే, వారి జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

అంతేకాకుండా.. ఇలా చేస్తే రిఫ్రెష్ గా ఉండటంతోపాటు మార్నింగ్ సిక్నెస్ నుంచి కూడా ఉపశమనం పొందవచ్చు..

**బరువు తగ్గుతారు:** ఊబకాయంతో బాధపడుతున్న వారు ప్రతిరోజూ ఉదయం నిద్రలేచిన తర్వాత కరివేపాకును నమలాలి. ఎందుకంటే ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దీనివల్ల శరీర నిర్విషీకరణ బాగా జరుగుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిని కూడా తగ్గించవచ్చు. మీరు కూడా బరువు పెరగడం వల్ల ఇబ్బంది పడుతుంటే.. పొట్ట కొవ్వును ఎలాగైనా తగ్గించుకోవాలనుకుంటే, కరివేపాకు మీకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

**జుట్టుకు మంచిది:** కరివేపాకు జుట్టు రాలడాన్ని నిరోధించడంలో మీకు సహాయపడుతుంది. ఉదయం పూట ముందుగా ఒక గ్లాసు నీరు తాగాలి. కొన్ని నిమిషాల తర్వాత, మీరు కొన్ని తాజా కరివేపాకులను నమలవచ్చు. ఆకులను సరిగ్గా నమలి తినండి.. అల్పాహారం తీసుకునే 30 నిమిషాల ముందు తింటే చాలా మంచిది.

# అక్కడ ఇన్ఫెక్షన్ సోకి దురదగా ఉంటే ఇలా చేయండి..



ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి. ఏ చిన్న సమస్య వచ్చినా సరే చిన్నదే కదా అని వదిలేయకూడదు. సమయానికి తగిన వైద్యం తీసుకుంటే సేఫ్ గా ఉండొచ్చు. అయితే చాలా మందిలో ఉండే చెడ్డ లక్షణం ఏమిటంటే ఏదైనా చిన్న సమస్య వచ్చినా పెద్ద సమస్య వచ్చిన దానిని నెగ్లెక్ట్ చేస్తూ ఉంటారు. అది నిజంగా తప్పు. ఎందుకంటే చిన్న చిన్నవి కూడా పెద్ద సమస్యలకి దారి తీసే అవకాశం వుంది.

అయితే ఫంగల్ ఇన్ఫెక్షన్స్‌లో వివిధ రకాలు ఉన్నాయి. ఉదాహరణకి ఈస్ట్ ఇన్ఫెక్షన్స్, ఫంగల్ నెయిల్ ఇన్ఫెక్షన్ ఇలా పలు రకాలు వున్నాయి. కానీ చాలా మందికి దీని పై అంత అవగాహన లేదు. అయితే ఈ రోజు మనం అసలు ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్స్ అంటే ఏమిటి..?, ఫంగల్ ఇన్ఫెక్షన్స్ లో రకాలు ఏవి..? అనే దాని గురించి తెలుసుకుందాం. మరి ఎటువంటి ఆలస్యం లేకుండా దీని కోసం ఇప్పుడే పూర్తిగా చూసేయండి. దీనితో మీకు ఫంగల్ ఇన్ఫెక్షన్స్ గురించి క్లియర్ గా తెలుసుకోవచ్చు. అలానే వాటి వలన ఎలాంటి సమస్యలు వస్తాయి అనేది చూడచ్చు.

**ఈస్ట్ ఇన్ఫెక్షన్స్:** ఈ ఇన్ఫెక్షన్ అనేది శరీరంలో వివిధ రకాల భాగాలకి సోకుతుంది. ఈస్ట్ అనే ఫంగస్ ద్వారా ఇది వ్యాపిస్తుంది. ముఖ్యంగా అయితే నోరు, గొంతు, గట్ మరియు వాజినా ప్రాంతంలో వచ్చే అవకాశం ఉంటుంది. అయితే కాంప్లికేషన్స్ ఏమి రావు. నోట్లో వచ్చే ఇన్ఫెక్షన్స్ మరియు వాజినాలో వచ్చే ఇన్ఫెక్షన్స్ తగ్గించొచ్చు. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం ఈస్ట్ ఇన్ఫెక్షన్ ఉంటే లోపల బుగ్గల్లో తెల్లటి ప్యాచెస్ వస్తాయి.

అలానే నాలుక మీద, నోటి మీద, గొంతులో ఈ ఇన్ఫెక్షన్ వస్తుంది. రుచి లేక పోవడం నొప్పి కలగడం లాంటివి కూడా మనం ఈస్ట్ ఇన్ఫెక్షన్స్ లో గమనించవచ్చు. వజినల్ ఇన్ఫెక్షన్ల లో అయితే దురద రావడం, నొప్పి కలగడం ఇలాంటివి మనం గమనించవచ్చు. యాంటీ ఫంగల్ మెడిసిన్స్ ఉపయోగించి వీటిని తగ్గించుకోవచ్చు. అలానే డాక్టర్ ని కన్సల్ట్ చేసి పరిష్కారం పొందవచ్చు. కాబట్టి ఈస్ట్ ఇన్ఫెక్షన్ వస్తే వాటికి తగిన చికిత్స చేయించుకోండి. దీనితో ఈ సమస్య నుండి బయట పడవచ్చు.

**అథ్లెట్ ఫుట్** : ఇది కూడా ఒక ఫంగల్ ఇన్ఫెక్షన్. డెర్మటోఫైట్స్ వలన ఇది వ్యాపిస్తుంది. వాతావరణం వేడిగా ఉన్నప్పుడు ఈ జబ్బులు వస్తాయి. పాదం పై ఉండే చర్మం పైన ఇన్ఫెక్షన్స్ వస్తాయి. అలానే చేతిలో, గోళ్ళ మీద కూడా ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉంటుంది. అలానే ఇది ఒకరి నుంచి మరొకరికి సోకే అవకాశం కూడా ఉంటుంది. దురద కలగడం, మండడం లాంటివి దీని యొక్క లక్షణాలు. ఈ వ్యాధి నుంచి మీరు బయట పడాలంటే యాంటీ ఫంగల్ మెడిసిన్స్ ఉపయోగించ వచ్చు లేదా మీరు ఒకసారి డాక్టర్ ని కన్సల్ట్ చేసి డాక్టర్ రికమెండ్ చేసిన యాంటీ ఫంగల్ మెడిసిన్ ని ఉపయోగిస్తే మరీ మంచిది. ఇలా ఈ సమస్య నుండి బయట పడవచ్చు.

**రింగ్వార్మ్** : రింగ్వార్మ్ అనేది కూడా ఒక ఫంగల్ ఇన్ఫెక్షన్. అయితే ఈ సమస్య వలన ఏమవుతుంది..?, అసలు ఇది ఏ భాగాలలో వస్తుంది..? అనేది చూస్తే.. ఈ రింగ్ వార్మ్ అనే ఫంగల్ డెడ్ టిష్యూ ద్వారా వ్యాపిస్తుంది. గోళ్ళు, చేతులు ఇలా వివిధ భాగాల్లో ఉండే డెడ్ స్కిన్ వలన ఇది వస్తుంది. రింగ్ లాంటి ప్యాచ్లు ఎక్కువగా ఈ ఇన్ఫెక్షన్ సోకినప్పుడు కనబడతాయి.

ఇక ఈ ఇన్ఫెక్షన్ తగ్గాలంటే ఏం చెయ్యాలి అనేది చూస్తే.. ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్ నుండి బయట పడాలి అంటే చాలా ఆప్షన్స్ వున్నాయి. యాంటీ ఫంగల్ క్రీమ్, మందులు, స్ప్రే, ఆయింట్మెంట్ వంటివి ఈ సమస్య నుండి బయట పడేస్తాయి లేదా ఒకవేళ మీకు లక్షణాలు మరీ ఎక్కువగా ఉన్నట్లయితే మీరు డాక్టర్ ని కన్సల్ట్ చెయ్యడం మంచిది. అలా మీరు ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్స్ ని తగ్గించుకుంటూ పూర్తిగా రికవరీ అవ్వచ్చు. ఇలా రింగ్ వార్మ్ అనే ఫంగల్ ఇన్ఫెక్షన్ నుండి సులువుగా బయట పడచ్చు. అంతే కానీ సమస్య చిన్నదే కదా అని నెగ్లెక్ట్ చేయడం ఏ మాత్రం మంచిది కాదు.

**జాక్ ఇచ్** : ఇది కూడా ఒక రకమైన ఫంగల్ ఇన్ఫెక్షన్. డెర్మటోఫైట్స్ వలన ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్ వస్తుంది ఇది చర్మాన్ని ఎఫెక్ట్ చేస్తుంది. తొడలు మరియు ఇతర ప్రాంతాల్లో వుండే చర్మాన్ని ఇది ఎఫెక్ట్ చేస్తుంది. ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్ వచ్చిందంటే చర్మం ఎర్రగా మారడం, దురదలు కలగడం, రంగు మారడం రావడం జరుగుతాయి.

అయితే ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్ నుండి ఎలా బయట పడవచ్చు అనేది చూస్తే... జాక్ ఇచ్ అనే ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్ నుండి బయట పడాలంటే మనకి వివిధ రకాల ఆప్షన్స్ ఉన్నాయి. అవి ఏమిటంటే యాంటీ ఫంగల్ క్రీమ్, పౌడర్ లాంటివి వున్నాయి. ఇలా మీరు యాంటీ ఫంగల్ క్రీమ్ ని కానీ పౌడర్ ని కానీ వాడి ఫంగల్ ఇన్ఫెక్షన్ నుండి బయట పడవచ్చు. ఒకవేళ కనుక మీకు లక్షణాలు ఎక్కువగా ఉన్నా ఇబ్బంది ఎక్కువగా ఉన్న డాక్టర్ ని వెంటనే కన్సల్ట్ చేయండి. దీనితో డాక్టర్ మీకు మంచి సలహా ఇస్తారు తద్వారా సమస్య నుండి బయట పడవచ్చు. కాబట్టి ఆలస్యం చేయకుండా ఫంగల్ ఇన్ఫెక్షన్స్ ని త్వరగా తగ్గించుకోండి.

**ఫంగల్ ఇన్ఫెక్షన్:** ఫంగల్ నెయిల్ ఇన్ఫెక్షన్స్ అనేవి కేవలం చర్మానికి మాత్రమే కాదు గోర్లకు కూడా వ్యాపిస్తాయి. గోళ్ల రంగు మారిపోవడం ఇలాంటి లక్షణాలు మనకు కనబడతాయి. అలానే విపరీతంగా గోళ్ళు నొప్పి వస్తాయి. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ చెప్పిన దాని ప్రకారం ఫంగల్ ఇన్ఫెక్షన్స్ వచ్చాయంటే తగ్గడం చాలా కష్టం. అలానే యాంటీ ఫంగల్ ట్రీట్మెంట్ ద్వారా సులువుగా అవి తగ్గవని కూడా తెలుస్తోంది. అయితే మరి ఈ సమస్య వస్తే ఏం చేయాలి అని అనుకుంటున్నారా...? మరి అది కూడా చూద్దాం. ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్ కనుక వచ్చిందంటే యాంటీ ఫంగల్ పిల్స్ ని తీసుకోవాలి.

ఈ పిల్స్ ని తీసుకోవడం వల్ల సమస్య తగ్గుతుంది. కాబట్టి మీకు గోర్ల లో ఇలాంటి సమస్య ఉంటే కచ్చితంగా డాక్టర్ ని కన్సల్ట్ చేయండి. దీనితో సమస్య నుండి దూరంగా ఉండొచ్చు.

**స్పోరోట్రిచోసిస్** : ఇది కూడా ఒక రకమైన ఫంగల్ ఇన్ఫెక్షన్. మట్టి ద్వారా కూడా ఇది వచ్చే అవకాశం ఉంటుంది. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ప్రకారం గులాబీ మొక్కలు వంటి వాటి నుండి కూడా ఇది వస్తుంది. అయితే ఇందులో మూడు రకాలు ఉన్నాయి. ఒకటి చర్మానికి వస్తుంది మరొకటి ఊపిరితిత్తులకు వస్తుంది. అలాంటి మరొక రకం కూడా ఉంది. చర్మానికి వచ్చే ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్ వలన ఏమవుతుందంటే చర్మానికి గాయాలు అవ్వడం, చర్మం పగలడం లాంటివి జరుగుతాయి.

అలానే చిన్న చిన్న కురుపులు లాంటివి వస్తాయి. అయితే ఇవి ఒకటి నుండి పన్నెండు వారాల పాటు డెవలప్ అవుతాయని సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అంటుంది. అలానే ఊపిరితిత్తుల్లోకి కూడా ఇది వస్తుంది. దగ్గు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు చెస్ట్ పెయిన్ జ్వరం లాంటి లక్షణాలు మీరు గుర్తించ వచ్చు. ఒకవేళ కనుక మీకు ఇలాంటి లక్షణాలు కనుక కనబడ్డాయంటే డాక్టర్ ని కన్సల్ట్ చేయండి. దీనితో ఈ ఫంగల్ ఇన్ఫెక్షన్ నుండి బయట పడవచ్చు లేదు అంటే అనవసరంగా ఇబ్బందులు వస్తూ ఉంటాయి. కాబట్టి తప్పక తగిన సమయానికి వైద్యం తీసుకుని సమస్య నుండి దూరంగా ఉండండి. ఏ బాధ లేకుండా ఆనందంగా, ఆరోగ్యంగా వుండండి.

# రాత్రి ఇవి తింటే ఉదయానికల్లా మలబద్ధకం దూరం



20 శాతం మంది జనాభా మలబద్ధకం సమస్యతో ఇబ్బంది పడుతూ ఉంటారు. అయితే ఈ రోజు నిపుణులు కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పారు. ఇక్కడ కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయి. ఈ ఆహార పదార్థాలను తీసుకుంటే కచ్చితంగా మలబద్ధకం సమస్య ఉండదు.

మలబద్ధకం సమస్యతో బాధపడే వాళ్ళు దీన్ని చూస్తే ఖచ్చితంగా మీ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అలానే మీకు సమస్యలేమీ కూడా ఉండకుండా ఆరోగ్యంగా ఉండడానికి ఇది తోడ్పడుతుంది. అయితే మరి ఇక ఎటువంటి ఆలస్యం చేయకుండా నిపుణులు చెబుతున్న అద్భుతమైన చిట్కాలు గురించి చూసేద్దాం.

చాలా మంది సతమతమయ్యే సమస్యల్లో కాన్స్టిపేషన్ ఒకటి. వివిధ కారణాల వల్ల కాన్స్టిపేషన్ సమస్య వస్తుంది. తక్కువ ఫైబర్ తీసుకోవడం, ఫిజికల్ ఇన్ ఆక్టివిటీ ఇలా మొదలైన కారణాల వల్ల కాన్స్టిపేషన్ సమస్య వస్తుంది. అయితే ఇక్కడ మల బద్ధకం సమస్యకు చెక్ పెట్టడానికి కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయి. ఈ ఆహార పదార్థాలను కనుక మీరు డైట్ లో తీసుకుంటే కచ్చితంగా ఈ సమస్య నుండి బయట పడవచ్చు.

**ఆపిల్స్** : ఆపిల్స్ తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది. రోజుకు ఒక ఆపిల్ తీసుకుంటే డాక్టర్‌కి దూరంగా ఉండొచ్చు అన్న సంగతి అందరికీ తెలుసు. ఆపిల్స్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది ఆపిల్ తీసుకోవడం వల్ల బౌల్ మూమెంట్ రెగ్యులర్ అవ్వడానికి సహాయపడుతుంది. అదే విధంగా మలబద్దకం సమస్యకు చెక్ పెట్టడానికి ఆపిల్స్ ఎంతగానో మేలు చేస్తాయి. ఆపిల్స్‌లో లాక్సేటివ్ ఫైబర్ ఉంటుంది. దీనినే పెక్టిన్ అంటారు.

స్టడీ ప్రకారం మలబద్దకం సమస్య ఉన్న వాళ్లు పెక్టిన్ సప్లిమెంట్స్ తీసుకున్నారని తెలుస్తోంది. నాలుగు వారాల పాటు ఇలాంటి ఆహార పదార్థాలను ఇవ్వడం వల్ల కాన్స్టిపేషన్ సమస్యకి వాళ్ళు చెక్ పెట్టేసారు. అలానే గట్ హెల్త్ కూడా బాగా ఇంప్రూవ్ అయింది. ఇలా ఇది ఎంతో బాగా ఉపయోగపడుతుంది. కనుక మీరు రెగ్యులర్ గా ఆపిల్స్ ని తీసుకోండి. ఒకవేళ కనుక మీకు అపిల్ పండ్లను తినాలి అని లేక పోతే యోగర్ట్, ఓట్మీల్ వంటి వాటితో మిక్స్ చేసుకుని తినండి. తద్వారా ఈ ప్రయోజనాలను పొందండి.

**ప్రూన్స్** : ప్రూన్స్‌లో కూడా చాలా అద్భుతమైన గుణాలు ఉంటాయి విటమిన్ ఎ, ఇ, పొటాషియం కూడా ఇందులో సమృద్ధిగా ఉంటుంది. డైజెస్టివ్ హెల్త్ కి ఇవి బాగా ఉపయోగపడతాయి. మల బద్ధకం సమస్య నుండి బయట పడడానికి బాగా హెల్ప్ చేస్తాయి. స్టూల్ ఫ్రీక్వెన్సీని పెంచుతుంది అలానే మలబద్ధకానికి పూర్తిగా స్వస్తి చెప్పేస్తుంది. మీరు పంచదార వేసుకోకుండా ఒక గ్లాసు ప్రూన్ జ్యూస్ తీసుకుంటే మంచిది. తద్వారా కాన్స్టిపేషన్ సమస్యకి పూర్తిగా చెక్ చెప్పేయొచ్చు.

**కివి** : కివి మనకి దొరుకుతూనే ఉంటాయి. వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అలానే ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. జీర్ణానికి ఇది బాగా ఉపయోగపడుతుంది. అలానే ఇది డైజెస్టివ్ ట్రాక్ట్ కి చక్కటి మేలు చేస్తుంది. ఒక సంవత్సరం పాటు స్టడీ జరపగా.. మలబద్దకం తో బాధపడే వాళ్ళు 33 మంది కాన్స్టిపేషన్ వున్నా వాళ్ళు 20 మంది లేని వాళ్ళు ఇందులో పాల్గొన్నారు. నాలుగు వారాల పాటు రోజుకి రెండుసార్లు కివిని ఇచ్చేవారు. అయితే కివి తీసుకోవడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు కనపడ్డాయి. ఇది మలబద్దకంను తగ్గించడానికి బాగా హెల్ప్ అయ్యింది. కాబట్టి కివిని మీరు తీసుకోండి. కాన్స్టిపేషన్ కి ఇక గుడ్ బై చెప్పేయండి.

**అవిస గింజలు** : అవిస గింజలు ఆరోగ్యానికి చక్కటి మేలు చేస్తాయి అన్న సంగతి అందరికీ తెలుసు. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అలాగే ఇతర ప్రయోజనాలు కూడా మీరు అవిసె గింజలతో పొందొచ్చు. 10 గ్రాముల అవిసె గింజల్లో మూడు గ్రాముల ఫైబర్ ఉంటుంది. మలబద్ధకం సమస్యతో బాధపడే వారికి ఇది చక్కని మేలు చేసింది. అవిసె గింజల్ని మీరు డైరెక్ట్‌గా తీసుకోవచ్చు లేదా జ్యూసులు, షేక్స్ మొదలైన వాటితో సర్వ్ చేసుకోవచ్చు. అవిసె గింజల నూనె కూడా ఉంటుంది దానిని కూడా మీరు సలాడ్స్ మొదలైన వాటిలో వాడొచ్చు. ఇలా అవిసె గింజలతో కూడా మీరు మల బద్ధకం సమస్యకు చెక్ చెప్పేయొచ్చు.

**పియర్స్** : ఇవి కూడా మలబద్ధకం సమస్యను పోగొడతాయి. ఒక మీడియం సైజు పియర్స్‌లో ఆరు గ్రాముల ఫైబర్ ఉంటుంది. మలబద్ధకం సమస్యని ఇది త్వరగా పోగొడుతుంది. ఇందులో ఇతర అద్భుతమైన గుణాలు కూడా ఉంటాయి. అవి కూడా సహాయం చేస్తాయి. కాబట్టి మలబద్ధకం సమస్యతో బాధ పడే వాళ్ళు ఈ పండ్లని కూడా ఎక్కువగా తీసుకుంటూ ఉండండి. మీరు ఈ పండ్లను తినొచ్చు లేదు అంటే సలాడ్స్, స్మూతీ, శాండ్విచ్ మొదలైన వాటిని తయారు చేసుకొని కూడా తీసుకోవచ్చు. ఎలా తీసుకున్న వీటి వల్ల అద్భుతమైన ప్రయోజనాలు కనపడతాయి. కాన్స్టిపేషన్ సమస్య కూడా పోతుంది.

**బీన్స్** : బీన్స్ ఆరోగ్యానికి చాలా మంచిది. ఫైబర్ కూడా వీటిలో సమృద్ధిగా ఉంటుంది. మలబద్ధకం సమస్యతో బాధపడే వారికి బాగా ఉపయోగపడతాయి. స్టూల్‌ని సాఫ్ట్‌గా మార్చడానికి కూడా ఇది బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి బీన్స్ ని కూడా మీరు ఎక్కువగా వాడండి. మీరు బీన్స్ తో కర్రీస్ వంటివి తయారు చేసుకోవచ్చు. లేదంటే సూప్ మొదలైన వాటిని కూడా చేసుకు తీసుకోవచ్చు. బీన్స్ తీసుకోవడం వల్ల బ్లోటింగ్, గ్యాస్ వంటి సమస్యలు కూడా తగ్గుతాయి.

**రబర్బ్** : ఇది కూడా మలబద్ధకం సమస్యను తొలగిస్తుంది. దీనిలో లాక్సివ్ ఎఫెక్ట్ ఉంటుంది. దీని వల్ల కూడా అద్భుతమైన ప్రయోజనాన్ని మీరు పొందొచ్చు. ఓట్ మీల్ వంటి వాటిలో దీనిని వేసుకుని తీసుకో వచ్చు. ఇది గట్ హెల్త్ కి చాలా మేలు చేస్తుంది.

**ఆర్టిచోక్స్:** ఇందులో ప్రోబయోటిక్స్ ఉంటుంది ఫైబర్ కూడా దీంట్లో ఉంటుంది. దీనిని తీసుకోవడం వల్ల కూడా మలబద్ధకం పూర్తిగా తగ్గుతుంది. ఇలా దీనితో కూడా మీకు మంచి మేలు కలుగుతుంది. కాబట్టి దీనితో కూడా మీరు వివిధ రకాల రెసిపీలని తయారుచేసుకొని తీసుకుంటే మంచిది దీనితో మలబద్ధకం సమస్యను పూర్తిగా దూరం చేసుకోచ్చు.

**కెఫిర్:** ఇది ఫెర్మెంటేడ్ మిల్క్ బేవరేజ్. ఇందులో ప్రోబయోటిక్స్ ఎక్కువగా ఉంటాయి. గట్ బ్యాక్టీరియాకి కూడా మంచిదే. మలబద్ధకాన్ని కూడా తగ్గిస్తుంది. స్టూల్ ఫ్రీక్వెన్సీని పెంచుతుంది. అలానే ఇంప్రూవ్ చేస్తుంది. కాబట్టి వీటిని కూడా మీరు రెగ్యులర్ డైట్ లో తీసుకోండి. సలాడ్ స్మూతీస్ వంటి వాటిలో కూడా వేసుకుని మీరు తయారు చేసుకోవచ్చు. ఇలా అద్భుతమైన ప్రయోజనాలను వీటి ద్వారా పొందొచ్చు.

**ఫిగ్స్** : వీటిలో కూడా ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. బౌల్ మోవ్మెంట్ కి ఉపయోగ పడుతుంది. చాలామంది కాన్స్టిట్యూషన్ సమస్యతో బాధ పడతారు. అలాంటి వారు రెగ్యులర్ గా తీసుకుంటే అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. ఇందులో 16 శాతం ఫైబర్ ఉంటుంది. మీరు ఫ్రూట్ సలాడ్ వంటి వాటిని చేసుకు తినవచ్చు లేదా స్మూతీస్ మొదలైన వాటిపై కూడా వేసుకుని తీసుకోవచ్చు.

**చిలకడ దుంపలు:** వీటిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అలాగే విటమిన్స్, మినరల్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. మలబద్ధకం సమస్యతో బాధ పడే వాళ్లకు ఇది చాలా మంచిది. ఒక మీడియం సైజు చిలకడదుంప లో నాలుగు గ్రాముల ఫైబర్ ఉంటుంది. చిలగడ దుంపల్ని ఉడకబెట్టుకొని తీసుకోవచ్చు లేదు అంటే వివిధ రకాల రెసిపీలని తయారు చేసుకుని కూడా తీసుకోవచ్చు. మీరు కాన్స్టిపేషన్ సమస్యతో బాధ పడుతున్నట్లయితే తప్పక చిలకడదుంపలు డైట్ లో తీసుకోండి. వెంటనే మీకు మంచి ఇంప్రూవ్మెంట్ కనపడుతుంది. వీటిని బేక్ వేసుకుని కూడా తీసుకోవచ్చు లేదా మామూలు బంగాళ దుంపలుని తయారు చేసుకున్నట్లు వీటితో రెసిపీలను తయారు చేసుకోవచ్చు. ఎలా తీసుకున్న అద్భుతమైన ప్రయోజనాలను మీరు చిలగడదుంపతో పొందొచ్చు.

**అవకాడో:** అవకాడోలో కూడా పోషక పదార్థాలు సమృద్ధిగా ఉంటాయి. మలబద్దకం సమస్యని కూడా ఇది దూరం చేస్తుంది. మలబద్ధకంతో బాధపడే వారికి ఇది చక్కటి సహాయం చేస్తుంది. ఫైబర్ సమృద్ధిగా ఉండే అవకాడో తీసుకోవడం వల్ల బరువు కూడా తగ్గవచ్చు. వీటిని బేక్ చేసుకు తీసుకోవచ్చు లేదా టోస్ట్ చేసుకొని కూడా మీరు దీనిని తీసుకోవచ్చు.

**ఓట్ బ్రాన్:** ఇందులో కూడా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. మలబద్దకం సమస్యను దూరం చేస్తుంది. గ్రనోలా బ్రెడ్ వంటివి కూడా మీరు దీంతో తయారు చేసుకొని తీసుకోవచ్చు తద్వారా మల బద్ధకం సమస్యను పూర్తిగా తగ్గించవచ్చు.

చూశారు కదా మన ఇంట్లో ఉండే ఆహార పదార్థాలతో మలబద్ధకం సమస్య నుండి ఎలా బయట పడవచ్చు అనేది. కనుక ఈ ఆహార పదార్థాలను మీరు మీ డైట్ లో తప్పక తీసుకుంటే కాన్స్టిపేషన్ సమస్య కి పూర్తిగా గుడ్ బై చెప్పేసి ఆరోగ్యంగా ఉండొచ్చు. అలానే ఏ సమస్య కూడా లేకుండా ఆనందంగా ఉండొచ్చు.

# చంద్రబాబు కుట్ర పన్ని వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్ద పెన్షన్ అందకుండా చేశాడు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల కమిషనా లేక బాబు కమిషనా అన్నట్లు ఈసీ వ్యవహార శైలి ఉందని, వేరే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడ ఆన్ గోయింగ్ మూడు స్కీముల నిధుల విడుదలను బాబు డైరెక్షన్ లో ఈసీ అడ్డుకోవటం అభ్యంతరకరమని, విద్యా దీవెన, ఇన్ పుడ్ సబ్సిడీ నిధులు విడుదల చేయకూడదని, కోడ్ ఉందని ఈసీ చెప్పిందని, చివరకు సబ్సిడీ పై విత్తనాల సరఫరా కూడా చేయకూడదంట అని అనకాపల్లి లో వైసీపీ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ అభ్యర్థి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ మూడు పథకాలు ఇవాళ ఎన్నికల సమయంలో ప్రకటించినవి కావు. గత ఐదేళ్ల నుంచి రాష్ట్రంలో లబ్దిదారులైన నిరుపేదలకు జగన్ ప్రభుత్వం అందిస్తున్నవే. అమలులో ఉన్న స్కీమ్ లకు ఎన్నికల కోడ్ వర్తించదని అందరికీ తెలిసిన విషయమే. కాని ఈసీ మాత్రం తన నిబంధనలకు అనుగుణంగా కాకుండా చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటోందని, పక్కన ఉన్న తెలంగాణా రాష్ట్రంలో మాత్రం పథకాల అమలుకు మోకాలు అడ్డలేదు. వచ్చే రెండు రోజులు తెలంగాణాలో రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు జమ కానున్నాయి. తెలంగాణాలో పంట నష్టపోయిన రైతుల ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వటానికి ఓకే చెప్పిందని, తెలంగాణాలో లేని కోడ్ ఇక్కడే ఎందుకు. చంద్రబాబు ఎన్డీఏతో జత కట్టిన తర్వాత ఈసీ వైసీపీ పట్ల వివక్షపూరితంగా వ్యవహరిస్తోంది అనటానికి ఇంతకు మించిన ఉదాహరణ ఉంటుందా. అక్కడ ఒకలాగ. ఇక్కడ ఒకలాగా అక్కడ ఇన్ పుట్ సబ్సిడీకి, రైతు భరోసాకు ఈసీ అనుమతి ఇచ్చింది. మన దగ్గరకు వచ్చేటప్పటికి ఎందుకు అనుమతించడం లేదు. నిబంధనలు రాష్ట్రానికి రాష్ట్రానికి మారతాయా.. అక్కడ ఎన్నికల కమిషన్ ఇక్కడ బాబు కమిషన్. చంద్రబాబు కుట్రలో ఈసీ ఆయుధంగా మారిందని,, చంద్రబాబు డైరెక్షన్ లో ఈసీ పేద వర్గాల పట్ల చూపిస్తున్న వివక్ష వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు 610 కోట్ల మేర విద్యా దీవెన నిధులు ఆగిపోయాయి. రైతులకు 847 కోట్ల ఇన్ పుట్ సబ్సిడీ నిధులు వారి ఖాతాల్లో జమ కాకుండా ఆగిపోయాయి. దీని వల్ల దాదాపు 7 లక్షల మంది పేద రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారు. సకాలంలో ఇన్ పుట్ సబ్సిడి ఇవ్వకపోతే రైతులు పంట ఎలా వేసుకుంటారు. చివరకు సబ్సిడీ పై విత్తనాల సరఫరా కూడా ఆపేసి రైతుల పొట్ట కొట్టడం కాదా. విద్యా దీవెన నిధులు అందకపోతే లక్షలాది మంది బడుగు, బలహీన విద్యార్థుల విద్యా సంవత్సరం మీద ప్రభావం పడదా.కుట్రలు కుతంత్రాలతో వైఎస్సార్ సీపీ విజయాన్ని అడ్డుకోవాలను కుంటున్నారు. పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వాళ్ల ఇబ్బంది పడేలా చేస్తున్నారు. ఈసీ నిర్ణయాన్ని తీవ్రంగా పరిగణించాల్సి వస్తోంది. చంద్రబాబు చెప్పినట్టల్లా ఈసీ ఎలా ఆడుతుంది.

చంద్రబాబు కుట్ర పేద వర్గాల పై ఏ స్థాయిలో ఉంటుందని అనటానికి ఇవే ఉదాహరణ. చంద్రబాబు ఎంతటి దుర్మార్గుడో... ఎంతటి పైశాచికత్వం అతనిలో ఉంటుందో ప్రజలు గ్రహించాలి. ఇటువంటి దుర్మార్గుడి పట్ల అప్రమత్తంగా ఉండాలి. చంద్రబాబు దొడ్డిదారిన అడ్డంకులు సృష్టించి అధికారాన్ని కాజేద్దాం అనుకుంటు న్నాడు. ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన ఎన్నికల కమిషన్, బాబు ఒత్తిళ్లకు లోనైతే ఎన్నికల ప్రక్రియ పై ప్రజల్లో విశ్వాసం ఎలా ఉంటుంది. బాబు అజెండా అమలు చేయాలి అనుకోవటం ఎంత వరకు సమంజసం.

గత ఐదేళ్లుగా వాలంటీర్లు వృద్ధాప్య పెన్షన్లు పొద్దున్నే ఇళ్లకు వెళ్లి ఇచ్చే వారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు కుట్ర పన్ని వాలంటీర్ల వృద్ధులు, వికలాంగులకు, ఒంటరి మహిళలు, తీవ్ర రోగ గ్రస్తులకు ఇళ్ల దగ్గర పెన్షన్ అందకుండా చేశాడు. చంద్రబాబు కుట్రల వల్ల ఈ రెండు నెలల్లో దాదాపు 70 మంది వృద్ధులు చనిపోయారు. అయినా చంద్రబాబుకు పేదల పట్ల కక్ష తీరటం లేదు. ఇవన్నీ చూస్తూ కూడా ఈసీ చంద్రబాబుకు వత్తాసు పలకటం మంచిది కాదు.

అందుకే ఈసీ తక్షణమే తన నిర్ణయాన్ని పున సమీక్షించుకోవాలి. కొనసాగుతున్న పథకాలు కనుక నిధుల జమకు అనుమతి ఇవ్వాలి అని పేర్కొన్నారు. ఈ సమావేశం అయన వెంట డాక్టర్ కే విష్ణుమూర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండా రాజీవ్ గాంధీ, వైసిపి నేత బొడ్డేడ కాశి ఉన్నారు.

# వైసిపికి విజయాన్ని చేకూర్చండి రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 82 వార్డు లో కార్పొరేటర్ మందపాటి సునీత జానకిరామరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ సిపి పార్టీ కే ఓటు వేయాలని ఇంటింటికి ఎన్నికల ప్రచారం బుధవారం శారద కాలనీలో లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ సతీమణి నివేదిత ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు.ఈ సందర్భంగా జానకిరామరాజు మాట్లాడుతూ. ప్రజల సహకారంతో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లు పూర్తి చేస్తుందని మరల ప్రజలు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే మరో ఐదేళ్లపాటు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పేద ప్రజల కొరకు మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.వైఎస్ఆర్సిపి నాయకులు., గైపురిరాజు, మునుగుశ్రీనివాసరావు, సిహెచ్ నానాజీ, సురభి సాయికుమార్, సురభి లక్ష్మి, మళ్ల సంతోష్, పెంట సీతారాం, డానియల్, సమ్మెట్ల అప్పారావు, వజ్రపు నాగేశ్వరరావు, కేకే రెడ్డి, నామా జార్జ్ వెర్షన్, పలకా చంటి, పి కళ్యాణ్, కొంద్రపు సత్తిబాబు, కొండబాబు,కోంద్రం సత్తిబాబు, కోన ఉమా, పాలికి కొండబాబు, చిం తా రాంజీ,సాలపు రమణ, పేరూరు కళ్యాణ్, మొల్లేటి మూర్తి,, కడిమిశెట్టి లక్ష్మణరావు, మొగులపల్లి సుబ్బారావు, ఈతలపాక సత్యనారాయణ, డొంక సత్తిబాబు,పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 13 వ తేదీ పది గంటల లోపు ఓటేసిన ఓటర్లకు మచిలీపట్నం లోని అన్ని దంత వైద్యశాలలో ఉచిత దంత వైద్య పరీక్షలు


## ఓటర్లలో చైతన్యం పెంచేందుకు తమ వంతు కృషి. డా. వినయకుమార్

**మచిలీపట్టణం, (ఆర్ఎన్ఐ):** ఈనెల 13 వ తేదీ జరగనున్న పోలింగ్ సందర్భంగా ఉదయం 10 గంటల లోపు తమ ఓటు హక్కు వినియోగించుకున్న మచిలీపట్టణం వారిలో ఎవరికైనా దంత వ్యాధులు న్నట్లయితే వారికి ఉచితంగా దంత వైద్య పరీక్షలు చేయటం జరుగు తుందని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ , కృష్ణా బ్రాంచ్ సెక్రటరీ వి.కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఆరోజు ఉదయం 10 గం.ల లోపు ఓటు హక్కు వినియోగించుకుని పోలింగ్ సిరా మార్క్ తో వారికి అందుబాటులో వున్న ఏ దంత వైద్యఆసుపత్రికి వచ్చిన రోగులు అందరికి ఉచిత దంత పరీక్షలు చెయ్యటం తో పాటు ఆ సమయంలో నమోదు చేయించుకున్న వారిలో లాటరీ తీసి, లాటరీ లో పేరు వచ్చిన ఒకరికి ఐదు వేల విలువైన దంత వైద్యచికిత్సను వారు ఎక్కడ దంత వైద్యం కావాలంటే ఆ సంబంధిత ఆసుపత్రిలో అందించడం జరుగు తుంది అని డా. వి కిరణ్ కుమార్ తెలిపారు.

ఓటర్లలో చైతన్యం పెంచే భాగంలో తమ వంతుగా మచిలీపట్నం దంత వైద్యులందరూ ఆరోజు పేర్కొన్న సమయంలో వచ్చిన వారికి ఈ ఉచిత సేవలు అందిస్తున్నట్లు అయన ఆ ప్రకటనలో తెలియచేసారు.

# కేంద్రం మెడ మీద" రాజ్యాంగం" మార్పు భయం, రాష్టం మీద "ఎపి ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్" భయం!







గడచిన ఐదు ఏళ్లుగా పరోక్ష మిత్రులుగా వుంటూ వచ్చిన భారత ప్రధాని నరేంద్రమోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి లు ఎన్నికలు మరో నాలుగైదు రోజులలోపే వున్న సమయంలో ప్రజల్లో అనుమానాలు రికేత్తించే ఆలోచనల ప్రకంపనల్లో మునిగిపోయారు.

ప్రస్తుతం జరుగుతున్న లోకసభ ఎన్నికల్లో 400 సీట్లు బిజెపి మిత్రపక్షాలు సాధించాలని లక్ష్యంతో కృషి చేస్తుంటే కొందరు బిజెపి నేతలు మాత్రం ఈ భారీ మెజారిటీ వస్తేనే ప్రస్తుత భారత రాజ్యాంగాన్ని రద్దు చేసి కొత్త రాజ్యాంగం ప్రవేశపెట్టగలిగే వీలుందని, కాకుంటే భారీ రాజ్యాంగ సవరణలు చేసే వీలు కల్పించగలిగే అవకాశం ఏర్పడుతుందని వివిధ సభల్లో నేరుగా చెబుతున్నారు. ఇక "మోడీ కా పరివార్ " పేరుతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయంలో కేంద్రంలో బిజెపి దాని మిత్రపక్షాలకు పార్లమెంట్ లో 2/ 3 వంతు మెజారిటీ వస్తే కాశ్మీర్ లో రద్దు అయిన 370 చట్టం కంటే భయంకరమైన ముస్లిం వక్ఫ్ బోర్డు రద్దు, సి ఏ ఏ - ఎన్ ఆర్ సి చట్టాన్ని తేవటం ద్వారా భారత్ లోకి అక్రమంగా చొరబడి తిష్ట వేసిన షుమారు 10 కోట్లకు పైగా బంగ్లా దేశీయులను దేశం నుండి గెంటివేసే వీలు కలగటం,మైనారిటి కమిషన్ రద్దు, టెర్రరిష్టులకు బ్రీడింగ్ కేంద్రాలుగా వున్న మదరసాలను రద్దుచేసి ఏకరూపు తరహా విద్యా వ్యవస్థను తీసుకు రాగలిగే వీలు తో పాటు ఇంకా ఇద్దరు పిల్లలు కనాలనే చట్టం,రాళ్ళదాడి, దౌర్జన్య కాండలో పాల్గొన్న వారి ఆస్తులు మొత్తం ప్రభుత్వం స్వాదీనం చేసుకుని 10ఏళ్ళ జైలు శిక్ష విధించే చట్టం, గడచిన 75 ఏళ్లకు పైగా కేంద్రంలోనూ వివిధ రాష్ట్రాలోనూ వుంటూ వచ్చిన మైనారిటీ మంత్రిత్వ శాఖలు రద్దు చేసే వీలు కలగటంతో పాటు మరికొన్ని వైరల్ అవుతున్న విషయాలు ముస్లిం లలో కూడా అభద్రతా భావం పెరుగుతోందని చెప్పాలి.

ఇక ఇప్పటికే ఖాయిలా పడిన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ రంగానికి అప్పగించటం సహజం అయినా గడిచిన కొన్నేళ్లుగా లాభల బాటలో వున్న ప్రభుత్వ రంగ సంస్థలను కూడా ప్రయివేట్ రంగానికి అప్పగించటం తో అంచెలవారీగా రిజర్వేషన్లు ఎత్తి వేసే కుట్ర కేంద్రం చేస్తోందని అనుమానిస్తున్న రిజర్వేషన్లు పొందుతున్న వర్గాలు, తమకు రాజ్యాంగం ప్రకారం సంక్రమించిన రిజర్వేషన్లు పొందుతున్న దళిత, గిరిజన తదితర వర్గాల్లో 400సీట్ల లక్ష్యం, దానికి తగ్గట్లు కొందరు బిజెపి నేతల రాజ్యాంగం రద్దు చేసి కొత్త రాజ్యాంగం ప్రవేశపెట్టటం లేదా భారీ రాజ్యాంగం సవరణలు చేయ్యటం లాంటి ప్రకటనలు దళిత, గిరిజన, ఇతర రిజర్వేషన్లు పొందుతున్న వారిలో కలవరం కల్గిస్తుంటే, ఇక "మోదీ కా పరివార్" పేరుతో సోషల్ మీడియా లో వైరల్ అవుతున్న పైన పేర్కొన్న విషయాలు ముస్లిం లలో ఆందోళన మరింతగా చోటుచేసుకుంటోంది.తద్వారా ఈ రెండు వర్గాలు బిజెపి నేతృత్వం లోని ఎన్ డి ఏ ప్రభుత్వానికి ఇప్పటికే వున్న దూరంని మరింత దూరంలోకి నెట్టేస్తునట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు ప్రధాని మోదీ వివరణ ఇస్తూ ఈ అపోహలు నమ్మవద్దని, తాను మరణించినా కూడా ఈ రాజ్యాగం మార్చే అవకాశం లేదని నొక్కి మరీ చెప్పుకోవాల్సి వచ్చింది.ఒక వేళ రాజ్యాంగ సవరణలు చేసినా స్వాతంత్రానంతరం 1950 లో తొలి రాజ్యాంగ సవరణ తో మొదలై గత నవంబర్ 2023 వరకు సుమారు 106 కి పైగా సవరణలు చేసిన రాజ్యాంగం డొల్ల మాత్రమే అని ఇక మారిస్తే పైన పేర్కొన్న అంశాలు మినహా మరి విధమైన ప్రధాన అంశాలు లేవని నిపుణులు భావిస్తున్నారు. అయినా ఉన్న హక్కులను చేతులారా తీసేందుకు తామెందుకు తొందరపడాలని రాజ్యాంగం ఆసరాతో అభివృద్ధి చెందుతున్న వర్గాలు నిర్ణయంతో వున్నాయి. ఇదే ప్రధాని నరేంద్ర మోదీ ఆశించిన 400 ఎం. పి లు గెలుపు లక్ష్యానికి అవరోధంగా మారింది. అయన అదేమీ లేదని చెప్పినా ఆ వర్గాలు నమ్మలేకపోతున్నాయని చెప్పక తప్పదు.

ఇక ఆంధ్రప్రదేశ్ విషయంలో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్ర మోదీ లు రహస్య మిత్రులుగా ప్రసిద్ధి చెందితే, కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారమన్ కొంచెం ముందుకెళ్లి జగన్మోహన్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీ దత్తపుత్రుడని ఆ రోజుల్లోనే బయటపెట్టేశారు. నాటినుండి జరిగిన సంఘటనలు కూడా ఈ రెండు అంశాలను బలపరుస్తూ వచ్చాయి.

అయితే ప్రస్తుతం ప్రధాని 400 సీట్ల లక్ష్యంగా పెట్టుకుని, తన నేతల ప్రకటనలతో కొన్ని వర్గాల్లో ఎలా అనుమానించ బడుతున్నారో ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా అదే పరిస్థితిని ఎదురుకుంటున్నారు.అదే ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2023. దీనితో ప్రతిపక్షాలు చేస్తున్న ప్రకటనలు ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయి.రాగల పది రోజులు ఈ చట్టం విషయం మీద ఆచి తూచి మాట్లాడమని అయన హితులు సలహా ఇచ్చేవరకు వచ్చింది.

ఇప్పటివరకు, గడచిన ఐదేళ్ల పాలనలో అనేకసార్లు బటన్ నొక్కిన అయన బటన్ నొక్కించుకున్నవారికి ఎనలేని శ్రేయోభిలాషిగా కన్పించి వుంటారు.అందులో అనుమానం లేదు కూడా.అయితే ఆర్థికంగా పెరిగిన భారంతో అంచలవారీగా 300 కరెంట్ యూనిట్లు వాడారని, నాలుగు చక్రాల వాహనం ఉందని ఇలా తదితర కారణాలు చూపి కొందరిని ఆయా పథకాలనుండి తొలగించటంతో అత్త తిట్టిందని కాక తోడి కోడలు దెప్పిందన్న పౌరుషం వచ్చిన సామెతలా పథకాల నుండి తొలగించబడినవారు తమకు పోయి, పక్కింటి వారికి వస్తున్నాయనే ఆగ్రహం పెంచుకుని కొందరు ప్రభుత్వం పై వ్యతిరేకత పెంచుకున్నారని చెప్పక తప్పదు. బి వో టి క్రింద వున్న హైస్పీడ్ రోడ్లు, కేంద్ర ప్రభుత్వ అదీనంలోని జాతీయ రహదారులు తప్ప ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని రోడ్లు అద్వాన్నంగా తయారై ప్రజలలో కంపరం పుట్టిస్తున్నా, రైతులు నేరుగా తమ ధాన్యాన్ని అమ్ముకునే వీలులేకుండా చేసి, అమ్మిన డబ్బు సకాలంలో రాకపోయినా, పదే పదే విద్యుత్ రేట్లు పెంచినా , చెత్తపన్ను విధించినా కూడా కిమ్మనని ప్రజలు మాత్రం రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-2023 పట్ల భయాందోళనతో ఉన్నారు. కారణం ఇప్పటికే రాష్ట్రంలో ఎంపిక చేసిన 16 రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఈ 16 సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసుల పరిధిలో స్థిరాస్తుల కొనుగోలుదారులకు ఒరిజినల్ డాక్యుమెంట్లకు బదులు జిరాక్స్ పత్రాలు ఇచ్చేలా ఆదేశాలు జారీ అవ్వటమే . దీంతో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై వివాదం, భయాందోళనలు రాజుకుంటున్నాయి. దేశంలో తొలిసారి అమలవుతోన్న ఈ చట్టం వల్ల తమ భూములకు రక్షణ లేకుండా పోతుందనే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది.పైగా పుండు మీద కారం జల్లినట్లుగా ఈ చట్టం భూకబ్జాదారులకు వరంగా మారుతుందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అధికారులు చేసిన తప్పిదాల కారణంగా, స్థిరాస్తుల వివాద పరిష్కారం కోసం కోర్టులకు వెళ్లిన ప్రజలుఇప్పుడు పరిష్కారం కోసం తిరిగి అధికారుల దగ్గరకే వెళ్లాల్సి వస్తోందని లాయర్లు కూడా ఆరోపిస్తున్నారు. పారిశ్రామికవేత్తలు పెద్ద మొత్తంలో భూములను సేకరించాలనుకుంటే, ఎదురయ్యే అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయనే ఉద్దేశంతో భూమిపై వివాదాలు కోర్టుల పరిధిలో ఉండొద్దనే ఉద్దేశంతో కేంద్రం ఈ చట్టాన్ని తీసుకొచ్చిందని, అయితే అన్ని రాష్ట్రాలు ఇంకా ఒక నిర్ణయానికి రాకుండానే ఆంధ్రప్రదేశలో తొలిసారిగా ప్రవేశపెట్టటం పట్ల ప్రజల్లో అనుమానం, ఆందోళనలు కూడా కలిగిస్తున్నాయని చెప్పాలి. భూమి క్రయవిక్రయాల సమయంలో జరిగే అవకతవకలను ట్రిబ్యునళ్లలో ప్రభుత్వం నియమించే టీఆర్వోలు పరిష్కరిస్తారని ప్రభుత్వం ఒక ప్రక్క చెబుతుండగా, దీని వల్ల ప్రజలకు లాభం కంటే నష్టమే ఎక్కువని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.


"మీ పేరు మీదున్న భూమి, తెల్లారే సరికే వేరే ఎవరి పేరు మీదో మారుతుందని,మీ ఆస్తులకు మీరు యజమాని కాకుండా పోతారు, పైగా భూయాజమాన్య వివాదాలపై విచారణ జరిపి తీర్పులిచ్చే అధికారం సివిల్ కోర్టులకు లేకుండా చేశారు అన్న విషయం ఇప్పటి వరకు వున్న సమస్యలకంటే అధికంగా ప్రజల్లో ఆందోళన కల్గిస్తోంది.

బిజెపి నేతలు తమ లక్ష్యం 400 పార్లమెంట్ సీట్లు రాగానే రాజ్యాంగం రద్దు చేసి కొత్తది తెస్తామని భయాందోళనలు రేకేత్తించినట్లే, రాష్ట్రంలో కూడా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మాట్లాడుతూ ఈ ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ అమలు చెయ్యటంలో ముఖ్యమంత్రి ఏమాత్రం వెనక్కి తగ్గరని పలమనేరులో చెప్పటం ప్రజల్లో కలిగిన అపోహలకు బలం చేకూర్చుతోంది.

ఎన్నికలు మరో వారం రోజులు ఉండగా కేంద్ర ప్రభుత్వానికి రాజ్యాంగం మార్చుతామని,

అలాగే రాష్ట్రంలో ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ 2023 అమలు చేసి తీరుతామని చెప్పటం పరిశీలిస్తే ఈ సమస్యలు ఎంతో సామరస్యంగా పరిష్కరించగలిగే నమ్మించగల హామీ కావాలి.లేదంటే ఓట్లు కుమ్మరించే వర్గాలు భయాందోళనల మధ్య ఉగిసలాడే ప్రమాదం ఉంది.వీటికి తోడు మరో సమస్య కూడా రాష్ట్రప్రభుత్వం ఎదుర్కొంటోంది. కర్ణుడి శాపంలా ఎన్నికలప్పుడే సమస్యలు దూసుకొస్తున్నాయి. రాష్ట్ర పునర్విభజనలో తెలంగాణా నుండి ఆంధ్రప్రదేశ్ లో విలీనమైన కుక్కునూరు, వేలేరుపాడు, కూనవరం, వరరామచంద్రాపురం, ఏటపాక మండలాలు,, బూర్గంపాడులోని కొన్ని గ్రామాలకు చెందిన పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామ గిరిజనులకి 2006 లో కి. సే రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఆర్ అండ్ ఆర్ జి. వో పాకెజ్ క్రింద కుటుంబానికి సరాసరి రు 6.80 ఇవ్వాల్సి ఉందని దానిలో ఆయన టైంలో మూడు లక్షలు ఇచ్చారని,అయితే 2019 లో ఎన్నికల ప్రచారంలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా కొయ్యలగూడెం లో జరిగిన సభలో జగన్మోహన్ రెడ్డి మూడు లక్షలతో కలసి తను అధికారంలోకి వస్తే మొత్తం ఒక్క కుటుంబానికి ఆర్ అండ్ ఆర్ క్రింద పదిలక్షలు ఇస్థామని ప్రకటించి అయిదేళ్లు గడచినా ఇంతవరకు ఇవ్వలేదని పేరంటాలమ్మ ట్రైబల్ మ్యాచివల్లి ఎయిడెడ్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు,జాతీయ గిరిజన నేత బిట్టా వెంకటేశ్వర రావు చెప్పటం జరిగింది. అయితే ముంపుకు గురయ్యే తమ పంట పొలాలకు ఎకరానికి 10 లక్షలు వెంటనే అప్పటి ప్రభుత్వంలో చెల్లించటం వలెనే గిరిజనులు, గిరిజనేతరులు కూడా ఆర్థికంగా నిలదొక్కుకు న్నామన్నారు.ప్రభుత్వం నగదు చెల్లించినా ఆ పొలాలు ఇంకా తమ అదీనంలోనే ఉండి పంటలు వేసుకుంటున్నామన్నారు. ఆర్ అండ్ ఆర్ పాకెజ్ నగదు అందే వరకు ఆ పొలాలు తమ అదీనంలోనే ఉంటాయన్న విషయం ఖరాఖండిగా చెప్పారు.

ఏతా వాతా పరిశీలిస్తే కేంద్రం ముందు "రాజ్యాంగం మార్పు" అనుమానం,రాష్ట్రప్రభుత్వానికి "ల్యాండ్ టైటిల్ యాక్ట్ 2023 " యాక్ట్ వలన ప్రజల్లో ఏర్పడిన భయం రానున్న ఎన్నికల్లో ప్రతిభంధకంగా మారుతున్నాయి. అయితే పులిమీద పుత్రలా రాష్ట్రానికి అదనంగా మరో సమస్య ఉంది. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులైన షుమారు 6 మండలాల్లోని మూడు లక్షల వరకు గిరిజనుల సమస్య ఉంది .మరో మూడు నాశలుగు రోజుల్లో పోలింగ్ పెట్టుకుని ఇలాంటి సున్నితంగా సమస్యలపై ఎవరు పడితే వారు మాట్లాడకుండా వారి వారి మంత్రులు, నేతలకు గ్యాగ్ ఆర్డర్ లాంటిది ఏమైనా జారీ చేస్తే మంచిదేమో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలోచించి ఓటర్లను తమ తమ వైపుకు మళ్లించుకుని విజయావకాశాలు పెంచుకోవటం అత్యంతావశ్యం.



చలాది పూర్ణచంద్ర రావు
సీనియర్ జర్నలిస్ట్,
సీనియర్ ఉపాధ్యక్షులు,
అఖిల భారత వార్తపత్రిక
ఉద్యోగుల సమాఖ్య (న్యూ ఢిల్లీ )
9491545699

## ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఉద్యోగుల మూకుమ్మడి సెలవు.. 80కి పైగా విమానాల రద్దు

దిల్లీ: ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన పలు విమానాలు రద్దయ్యాయి. దాదాపు 80 విమాన సేవలు నిలిచిపోయినట్లు సమాచారం. సిబ్బంది ఒక్కసారిగా అనారోగ్య కారణంతో సెలవు పెట్టడమే ఇందుకు కారణం. సంస్థలో కొన్ని విధానాలపై నిరసన వ్యక్తం చేస్తూ దాదాపు 300 మంది మూకుమ్మడిగా సెలవుపై వెళ్లినట్లు సమాచారం.

కొంతకాలంగా 'క్యాబిన్ క్రూ'లో ఓ వర్గం అసంతృప్తితో ఉన్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు తెలిపాయి. ఏఐఎక్స్ కనెక్ట్, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విలీన ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి సిబ్బంది పలు అంశాలపై నిరసన వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడించాయి. ఈ విషయాన్ని గత నెల కంపెనీ దృష్టికి 'ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఎంప్లాయిస్ యూనియన్' తీసుకెళ్లింది. సిబ్బందిలో అందరినీ సమానంగా చూడడం లేదని ఆరోపించింది. ఇది తమ స్థైర్యాన్ని దెబ్బతీస్తోందని పేర్కొంది.

అకస్మాత్తుగా విమానాలను రద్దు చేయడంపై బుధవారం ఉదయం పలువురు ప్రయాణికులు సామాజిక మాధ్యమాల వేదికగా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ క్షమాపణలు చెప్పింది. ఏడు రోజుల్లోగా ప్రయాణాన్ని రీషెడ్యూల్ చేసుకోవచ్చని సూచించింది. లేదా రిఫండ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరింది. ప్రస్తుతం సెలవులో ఉన్న తమ సిబ్బందితో సంప్రదింపులు కొనసాగిస్తున్నట్లు వెల్లడించింది.

మరో విమానయాన సంస్థ విస్తారాలోనూ నెలక్రితం ఇదే తరహా సమస్య తలెత్తిన విషయం తెలిసిందే. ఈ రెండూ టాటా గ్రూప్‌నకు చెందిన సంస్థలే కావడం గమనార్హం. విమానయాన వ్యాపారాల పునర్‌వ్యవస్థీకరణలో భాగంగా ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, ఏఐఎక్స్ కనెక్ట్, విస్తారాను ఎయిరిండియాలో టాటా గ్రూప్ విలీనం చేస్తోంది.

### 32 వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్



ఈరోజు దక్షిణ నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు 32 వార్డులో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు .ఇంటింటికి వెళ్లి గాజు గ్లాస్ గుర్తుపై ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తనకు, ఎంపీ అభ్యర్థి శ్రీ భరత్ గారికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయాన్ని అందజేయవలసిందిగా కోరారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు నేరుగా కలిసి ప్రతి సమస్యను పరిష్కారం చేస్తానని, ఒక అవకాశం ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శ్రీ కందుల నాగరాజు గారు టిడిపి, బిజెపి, జనసేన శ్రేణులు పాల్గొన్నారు

## అప్పటి నుంచే నేను జనసేన పార్టీకి గట్టి మద్దతుదారుడ్ని: నరేశ్



జనసేన పార్టీపైనా, ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పైనా టాలీవుడ్ సీనియర్ నటుడు నరేశ్ మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఇవాళ ఆయన జనసేనాని పవన్ కల్యాణ్ ను ఉద్దేశించి ఓ ట్వీట్ చేశారు. "డియర్ పవన్ కల్యాణ్.... జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి నేను మీ పార్టీకి గట్టి మద్దతుదారుడిగా ఉన్నాను. మీ నాయకత్వం, ఏపీ పట్ల మీ దార్శనికత నాలో స్ఫూర్తిని రగిలించాయి. మీ ప్రస్థానం ఒక ఆశా కిరణం. మీ ఆశయ సిద్ధి కోసం మేం ఐక్యంగా మీ వెంట నిలుస్తాం" అంటూ నరేశ్ ట్వీట్ చేశారు.

ఇటీవల పవన్ కల్యాణ్ ఓ ప్రసంగం సూపర్ స్టార్ కృష్ణ ప్రస్తావన తెస్తూ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన సమయంలోనూ... పవన్ కు నరేశ్ మద్దతుగా నిలిచారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి ఫలాలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కాంగ్రెస్ పార్టీకి వేసే ఓటు ద్వారానే ఇటు రాష్ట్రంలోనూ, అటు కేంద్రంలోనూ అభివృద్ధి ఫలాలు దేశ ప్రజలకి అందుతాయని అనకాపల్లి అసెంబ్లీ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఐ.ఆర్ .గంగాధర్ అన్నారు .మంగళవారం అనకాపల్లి పట్టణం పూడిమడక రోడ్డు ,మరియు పెద్ద రెల్లి వీధి ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు దాసరి సంతోష్, యూత్ కాంగ్రెస్ నాయకులు కొల్లి సత్య రావు ,నందికి విజయ్ కుమార్ మొదలవారు పాల్గొన్నారు.

## ఓటర్లకు బ్యాలెట్, ఈవీఎం వినియోగంపై అవగాహన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పాత 19వ వార్డులో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థుల విజయం కోసం జనసేన అసెంబ్లీ అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ గ్లాస్ గుర్తుపై పోటీ చేస్తున్నారని, బిజెపి పార్లమెంటు అభ్యర్థిగా సీఎం రమేష్ కమలం గుర్తుపై పోటీ చేస్తున్న విషయాన్ని బూత్ పరిధిలో ఓటర్ లకు వివరించడానికి బ్యాలెట్ పేపర్ తో పాటు ఈవీఎం నమోనాలు అసెంబ్లీ అభ్యర్థి ఈవీఎంల సంఖ్యను పార్లమెంటు అభ్యర్థి ఈవీఎంల సంఖ్యను వివరిస్తూ ముందుగా పార్లమెంటరీ అభ్యర్థి ఓటు ఇస్తారని రెండో ఓటుకే అసెంబ్లీ అభ్యర్థి ఓటు ఇస్తారని దీన్ని బాగా గుర్తు పెట్టుకోవాలని ఓటర్ లకు బ్యాలెట్ పేపర్ కలర్ ను కూడా తెలుపు రోజ్ కలర్ లో ఉంటాయని పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ పార్టీ నాయకులతో కలిసి బుధవారం ఉదయం దిబ్బ వీధి నాగేంద్రుడు గుడి రోడ్డు రైతు బజార్ ఏరియా సంతోషిమాత కోవెలరోడ్డు చదరం నూకయ్య వీధులలో పర్యటించారు. ఈ కార్యక్రమంలలో మల్ల రామకృష్ణ పీలా రమణారావు మద్దాల వరహా నూకేశ్వరరావు,మల్ల మోహన్ దొడ్డి నూక అప్పారావు ఆళ్ల నాయుడు వీయ్యపు రాజు మల్ల జగదీష్ ఆళ్ల గోవింద మద్దాల జగదీష్ ఆళ్ల మాధవ నాగరాజు కొణతాల త్రినాద్ తదితరులు పాల్గొన్నారు.

## కొణతాల ని గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి మాజీ మంత్రి పడాల అరుణ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరిగి అభివృద్ధి చెందాలంటే కూటమి తరపున అనకాపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొణతాల రామకృష్ణ ని గెలిపించి ప్రజాస్వామ్య వ్యవస్థ ని కాపాడాలని మాజీ మంత్రి జనసేన పార్టీ పి.ఏ.సి.సభ్యురాలు అనకాపల్లి నియోజకవర్గ జనసేన పరిశీలకులు పడాల అరుణ అన్నారు, బుధవారం అనకాపల్లి మండలం వెంకుపాలెం, కుంచంగి గ్రామాల్లో పర్యటించిన ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయా పరిణామాలను ప్రజలు పట్టించుకోవాలని గ్రామీణాభివృద్ధి పూర్తిస్థాయిలో కుంటుపడిందని, జగన్మోహన్ రెడ్డి తీసుకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టం వలన రాష్ట్రంలోని రైతులు తీవ్ర ఇబ్బందులు పడతారని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ఒక్క చాన్స్ ఇచ్చి ప్రజలు తప్పు తెలుసుకున్నారని మరో చాన్స్ ఇచ్చి మోసపోవద్దని పడాల అరుణ ప్రజలను కోరారు, రాష్ట్రంలో జరగ నున్న ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో బీజేపీ, తెలుగుదేశం, జనసేన అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు కొణతాల రామకృష్ణ రాజకీయ ప్రజా జీవితంలో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూనే ఉన్నారని అందుకే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కొణతాల ను కోరి మరీ పోటీలోకి దించారని కొణతాల ను ప్రజలు గెలిపిస్తే ఉత్తరాంధ్ర లోని ప్రాజెక్టులు పూర్తి అవుతాయని భీశెట్టి ప్రజలకి హామీ ఇచ్చారు ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసి కనుబుడ్డి నరసింగరావు, జనసేన నాయకులు పడాల శరత్,మునకాల జగన్నాద రావు, దాసరి యస్వంత్,ఇజ్జురోతు కృష్ణ, నడుపూరు అనీల్, శ్యామ్, కొలసాని రమణ,తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి అభివృద్ధి రామకృష్ణ, సి.ఎం రమేష్ వల్లే సాధ్యం



**కశింకోట, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ,జనసేన , బీజేపీ ల ఉమ్మడి అభ్యర్థి సీయం రమేష్‌ను, అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుండి కూటమి అభ్యర్థి గా కొణతాల రామకృష్ణ ను అత్యధిక మెజార్టీ తో సార్వత్రిక ఎన్నికలలో గెలిపించాలని కోరుతూ టిడిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పెదపాటి కళ్యాణి కోరారు.

మేజర్ పంచాయతీ కశింకోటలో ఆమె ప్రచారం ప్రారంభించి ఇందిరా కాలనీలో గడప గడప తిరిగారు.బుధవారం ఉదయం ప్రారంభమైన ప్రచార కార్యక్రమం 47వ బూత్‌కు చెందిన అఫిషియల్ కాలనీ,భవాని కాలనీ, కోనేర్ గట్టు ప్రాంతాలలో గడప గడపకు సుడిగాలి పర్యటన చేశారు. ఆమెకు ప్రతి ఇంటా సాధర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడుతూ వైసిపి పాలన వైఫల్యాలను ఎండ గడుతూ కూటమి అభ్యర్థులకు ఎందుకు ఓటు వేయాలో వివరించారు.

పార్లమెంటు అభ్యర్థి సీయం రమేష్ గడిచిన 12 సంవత్సరాలుగా రాజ్యసభ సభ్యులు గా ప్రజాసేవలో ఉన్నారు అని రాష్ట్రంలో అనేక సందర్భాల్లో రాష్ట్ర అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేసిన అనుభవం ఉన్న వ్యక్తి. ఎన్నో వందల మంది కి ఉపాధి చూపించిన మంచి మనిషి సీయం రమేష్ అన్నారు. అదేవిధంగా మనందరి మనిషి మచ్చలేని నాయకుడు కొణతాల రామకృష్ణ అన్నారు. ఒక ఉద్యమకారుడు. ప్రజలకు ఏదైనా సమస్య వస్తే అది ప్రభుత్వ పరంగా పరిష్కరింపబడేవరకు విశ్రమించని విక్రమార్కుడు అన్నారు. అది రైతుల నల్లబెల్లం సమస్య కావచ్చు,,రైవాడ నీటి సమస్య కావచ్చు, మున్సిపల్ ఉద్యోగుల జీతాలు సమస్య కావచ్చు, అనకాపల్లి మెయిన్ రోడ్ విస్తరణ కావచ్చు అని తెలిపారు. ఇవి కదా కొణతాల చేసిన అభివృద్ధి కి తార్కాణాలు అని అన్నారు. ఇలాంటి వారికి ఓటువేసివారి విజయానికి సహకరించమని అభ్యర్థించారు. ఓటర్లకు ఈవీఎం లో ఓటు వేసి విధానంపై ఆమె అవగాహన కల్పించారు.ఈ ప్రచార కార్యక్రమం లో 47వ బూత్ ఇన్చార్జ్ లు శేష సాయి, తట్టా శ్రీను,సంతోష్, నాయుడు అధిక సంఖ్యలో మూడు పార్టీల అభిమానులు,మహిళలు పాల్గొన్నారు.

## హరి ఓం ,
## భవ దారిద్ర్యం - భావ దారిద్ర్యం

భోజనం వడ్డించమని అడిగాడు పోతన తన భార్యతో. ఆమె చోద్యంగా చూస్తూ 'అదేమిటండీ! ఇప్పుడే కదండీ భోజనం చేసి వెళ్లారు. మళ్లీ భోజనం అంటున్నారు? మళ్లీ అప్పుడే ఆకలయిందా' అని నవ్వుతూ అడిగింది ఆ సాధ్వీమణి.

దిగ్భ్రమ చెందాడు పోతన. ఇదేమిటి? ఈవిడ ఇలా చెబుతోంది అని విస్మయంగా చూశాడు భార్య వైపు. 'నేను భోంచేశానా?' అని అడిగాడు. 'అవును. కూర్చుని ఒక పద్యం కాబోలు వ్రాశారు. ఆపైన నేను భోజనం చేయమంటే చేశారు. మీరు తిన్న తర్వాత అలవాటు ప్రకారం, నేను మీరు తిన్న విస్తరిలోనే భోం చేశాను' అంది.

'ఏదీ నువ్వు తిన్న విస్తరి?' 'బైట తొట్లో వేశాను' అంది ఇల్లాలు.

బయటికి వచ్చి కుప్పతొట్లో చూశాడు. అప్పుడే ఒక కుక్క ఆ విస్తరిని నోటిలోకి లాక్కుని దొరకకుండా పరుగెత్తి పోయింది. ఇంట్లోకి వచ్చి కూర్చుని తను వ్రాస్తున్న చోట కూర్చుని చూశాడు. అక్కడ ఒక త్రాటియాకుపైన-

అలవైకుంఠ పురంబులో నగరిలో నామూల సౌధంబు దా/ పల మందార వనాంతరామృత సరః ప్రాంతేందు కాంతోప లో/ త్పల పర్యంక రమావినోదియగు నాపన్న ప్రపన్నుండు వి/ హ్వల నాగేంద్రము పాహిపాహి యన కుయ్యాలించి సంరంభియై'

మొసలితో యుద్ధం చేస్తూ శక్తులుడిగి చేష్టలు కోల్పోయిన నాగేంద్రము (గజశ్రేష్ఠుడు) ఈ జగత్తును ఎవరు సృష్టించి పరిరక్షిస్తుంటారో వారు కాపాడాలి అని 'ఎవ్వనిచే జనించు' 'జగమెవ్వని లోపల నుండు లీనమై' అని అర్థిస్తుంది, ప్రార్థిస్తుంది, అపుడు

'ఆ వైకుంఠ నగరంలో సౌధంలో మూలన మందార వనామృత సౌరభంలో రమాదేవితో క్రీడిస్తున్న ఆపద్బాంధవుడైన మహావిష్ణువుకు ఆ గజేంద్రం యొక్క మొర వినిపించి, వెంటనే పూనుకుని ఉన్నపళాన ఆపద్రక్షకు డుపక్రమించినవాడై రక్షణకు!

దిగ్భ్రమతో పోతన కళ్ల వెంట ఆనందభాష్పాలు!

ఆనందాతిరేకం! అంతలోనే దుఃఖాతిరేకం!

పరుగు పరుగున వచ్చి దిగ్భ్రమతో నిశ్చేష్టుడైన పోతనను చూసి కుదుపుతూ 'స్వామీ స్వామీ!' అని పిలిచింది ఆ పతివ్రతామతల్లి. తేరుకుని ఆమె భుజంపై తలవాల్చి మళ్లీ అమిత రోదనకు గురయ్యాడు పోతన. కాసేపు అతడిని దుఃఖింపనిచ్చి, ఆపైన ఓదారుస్తూ 'ఏం జరిగింది నాథా! ఎందుకంతగా దుఃఖిస్తున్నారు' అని అడిగింది ఇల్లాలు.

'శ్రీరామచంద్రుడు! శ్రీరాముని దర్శనభాగ్యం పొందావు నువ్వు! అనంత భాగ్యరాలివి! ధన్యాత్మవు. నాకా భాగ్యం కలుగలేదు' అని చెపుతూ ఉన్నాడు పోతన. ఏడుస్తూ ఉన్నాడు మళ్లా వెంటనే దుఃఖాభ్యాగ్నుడై!

'అవునా స్వామీ! నిజమా! ఇంతక్రితం వచ్చి వ్రాసి, భోజనం చేసి వెళ్లినవారు సాక్షాత్ శ్రీమన్నారాయణుడైన శ్రీరామచంద్రమూర్తియా?'

'అవును దేవీ! ఇది శ్రీరాముల వారు తమ స్వహస్తాలతో వ్రాసిన పద్యం! విను' అని ఆ పద్యాన్ని వెక్కిళ్ల మధ్యనే పాడుతూ, చెపుతూ, ఏడుస్తూ 'చూడు - నువ్వు భగవంతుడి దర్శనం పొందావు - వారు వ్రాస్తున్నది చూశావు - నీ స్వహస్తాలతో భోజనం పెట్టావు - వారి స్పర్శనం పొందావు! నాకేదీ ఆ భాగ్యం? ఆ స్వామి తిన్న ఎంగిలాకును ముట్టుకునే భాగ్యం కూడా నాకు లేకపోయింది కదా!' అని మళ్లీ ఏడుస్తూ తీవ్ర ఆవేదనకు గురయ్యాడు పోతనామాత్యుడు.

'స్వామీ! మీరు తీవ్రమైన దుఃఖంతో ఆవేదన చెందుతున్నారు. శ్రీరామచంద్రమూర్తి మీ రూపంలో వచ్చి, మీరు వ్రాసినట్లుగా వ్రాసి, మీరు తిన్నట్లుగా తిని, నాకు మహద్భాగ్యమైన అవకాశం ఇచ్చారు. మీరే తానై స్వామి వస్తే, మళ్లా మీకు దర్శనం ఇవ్వలేదని దుఃఖిస్తారేం? ఇంత గొప్ప 'మహా భాగవత కావ్యాన్ని' తెనిగిస్తున్న మీ అపూర్వమైన పాండిత్యం చూసి, ఆనందం పట్టలేక, మీ రచనలో తానూ పాలు పంచుకోవాలని నిశ్చయించుకుని, మీకు భ్రమ కలిగించి బయటకు పంపి, తాను మీ రూపంలో వచ్చి, 'తనను గురించి తానే' గొప్పగా వ్రాసుకున్నాడు. ఇంత మహాభాగ్యులు మీరు. మీరు తెనిగిస్తున్న 'మహాభాగవతం' ఆచంద్రార్కం ప్రసిద్ధి పొందుతుంది. మీ రాముడు మీ లోపల ఆత్మారాముడై ఉన్నాడు. దుఃఖం మాని, ప్రశాంతంగా కూర్చుని ధ్యానమగ్నులుకండి! మీకే అర్థం అవుతుంది' అంది.

వెంటనే ధ్యానమగ్నుడయ్యాడు పోతనామాత్యుడు. తన ధ్యాసను భ్రూమధ్యంలో నిలిపి, తన ఉచ్ఛ్వాసనిశ్వాసాలను తదేకంగా గమనిస్తూ అంతర్ముఖుడయ్యాడు. తన హృదయ కుహరంలో కొలువైవున్న ఆత్మారాముడిని చూసి పరమానంద భరితుడయ్యాడు 'రామదాసు'లాగా!

భవ సంతృప్తినీ, భావసంతృప్తినీ పూర్తిగా పొందారు పోతన దంపతులు. ఏ మాత్రం భవ దారిద్ర్యం కానీ, భావ దారిద్ర్యం కానీ లేనివారు! ముక్తజీవులు! ధన్యులు! పుణ్యాత్ములు!

వీరభద్ర విజయం, భోగినీ దండకం పోతన ఇతర రచనలు. పరమ ప్రఖ్యాతి పొందినదీ, ప్రతి కవీ, పండితుడూ, ప్రతి సాహితీ ప్రియుడు పరవశించేది 'మహాభాగవతం'! ఈ కావ్యానువాదం, ఇందులోని గజేంద్ర మోక్షం, ప్రహ్లాద చరిత్ర అజరామరాలు. పోతన కలికితురాయి మహాభాగతం!

ఇలాంటిఘటనలు మన దేశంలో రచయితలకు అనేకంగా జరిగినాయి అంటారు రామదాసు తులసి దాసు గారికి ప్రతి రోజు హనుమ దర్శనం ఇచ్చే వారట ఇంకా మొల్ల కంచి కామాక్షి ఇప్పటికీ కనుపిస్తుంది అంటారు .ఇక చెంగనూరుఅమ్మ వారి గుడి ఇప్పటికీ కనిపిస్తారు నమ్మలేని వారు అక్కడ ధ్రువ పర్చుకోవచ్చు.

ఎందుకని ఇదంతా దేవుడిగాకనిపించింది ఈ దేశం లోనే. జేసస్,బుద్ధ , వారు మనుషులు .ప్రభావాన్ని చూప వచ్చు భౌతికంగా కనబడలేదు.

## లావుగా ఉన్నాడని కొడుకుతో బలవంతంగా ట్రెడ్‌మిల్

ఓ తండ్రి విపరీత చర్య వల్ల ఆరేళ్ల కుమారుడు మృత్యుఒడికి చేరాడు. కన్న కొడుకు లావుగా ఉన్నాడని భావించిన ఆ వ్యక్తి ట్రెడ్‌మిల్‌పై బలవంతంగా పరిగెత్తించాడు. బాలుడి వయసును కూడా చూడకుండా వేగాన్ని విపరీతంగా పెంచాడు. దీంతో అభంశుభం తెలియని ఆ బాలుడు గాయాలపాలై కొన్ని రోజులకు ప్రాణాలు విడిచాడు. అమెరికాలో మూడేళ్ల క్రితం జరిగిన ఈ విషాదకర ఘటనకు సంబంధించిన దృశ్యాలు విచారణ కారణంగా వెలుగులోకి వచ్చాయి.

కుమారుడి మృతికి కారణమయ్యాడన్న అభియోగాలపై న్యూజెర్సీకి చెందిన క్రిస్టోఫర్ గ్రెగర్ 2021లో అరెస్టయ్యాడు. ఈ కేసుకు సంబంధించి తాజాగా కోర్టులో విచారణ జరగ్గా.. బాలుడి మృతికి కారణమైన ట్రెడ్‌మిల్ పరుగు దృశ్యాలను సాక్ష్యాలుగా న్యాయస్థానంలో ప్రదర్శించారు. ఆ ఏడాది మార్చి 20న క్రిస్టోఫర్ తన కుమారుడు కోరీని తీసుకుని స్థానికంగా ఉన్న ఓ ఫిట్‌నెస్ సెంటర్‌కు తీసుకెళ్లాడు.

బాలుడు లావుగా ఉన్నాడని ట్రెడ్‌మిల్‌పై పరిగెత్తించాడు. అతడికి కష్టంగా అనిపిస్తున్నా సరే వేగాన్ని చాలా పెంచాడు. దీంతో ఆ బాలుడు పలుమార్లు కిందపడిపోయాడు. అయినప్పటికీ ఆగకుండా ఆ తండ్రి బలవంతంగా తన కొడుకును ట్రెడ్‌మిల్ ఎక్కించాడు. వద్దని చెబితే కొట్టాడు. కొన్ని రోజులకు అతడు తీవ్ర అనారోగ్యానికి గురవడంతో 2021 ఏప్రిల్ 1న బాలుడిని తల్లి ఆసుపత్రికి తీసుకెళ్లగా అసలు విషయం బయటపడింది. అయితే, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగింది.

ఆ మరుసటిరోజే ఆ బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. స్కానింగ్‌లో అతడి అంతర్గత అవయవాలకు తీవ్ర గాయాలైనట్లు తేలింది. గుండె, కాలేయంపై తీవ్ర ప్రభావం పడటంతో పాటు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందుల కారణంగా అతడు మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. క్రిస్టోఫర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. కోర్టులో ఈ దృశ్యాలను చూసి బాలుడి తల్లి కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ కేసులో అతడికి జీవితఖైదు పడే అవకాశముంది.

## ఆన్‌లైన్ జూదంలో అప్పులపాలు.. సాఫ్ట్‌వేర్ ఇంజినీరు ఆత్మహత్య


పృథ్వీ

హైదరాబాద్: ఆన్‌లైన్ గేములతో డబ్బులు కోల్పోయిన ఓ యువ సాఫ్ట్‌వేరు ఇంజినీరు మనోవేదనతో బల వన్మరణానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. కరీంనగర్ జిల్లా గంగాధర లోని మధురా నగర్‌కు చెందిన నాగుల లక్ష్మణ్, లక్ష్మిల కుమారుడు పృథ్వీ(25) బీటెక్ పూర్తి చేసి ఏడాది క్రితం హైదరాబాద్‌లోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేరు ఇంజినీరుగా చేరారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని నోయిడాకు వెళ్లాలని కంపెనీ సూచించడంతో రెండు నెలల కిందట అక్కడకు వెళ్లారు. స్నేహితులతో కలిసి ఓ గదిలో ఉండేవాడు. ఈ క్రమంలో ఆన్‌లైన్‌లో పరిచయమైన ముగ్గురు వ్యక్తులు అతన్ని ఆన్‌లైన్ జూదంలోకి దింపారు. ఇందు కోసం పృథ్వీ వివిధ కారణాలు చెప్పి స్నేహితుల వద్ద రూ.12 లక్షలు అప్పు చేశారు. కానీ నాలుగు రోజుల్లోనే మొత్తం పోగొట్టుకున్నారు. దీంతో 15 రోజులుగా ఉద్యోగానికి వెళ్లకుండా గదిలోనే ఉండేవారు. అప్పులు ఎలా చెల్లించాలో తెలియక ఆందోళనకు గురై శనివారం రాత్రి గదిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నారు. ఈ మేరకు నోయిడా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కుటుంబసభ్యులు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

# పేదలకు మేలు చేసిన వైకాపా ప్రభుత్వాన్ని గెలిపించండి : ఎంపీపీ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అభివృద్ధి సంక్షేమం పేదలకు మేలు చేసిన ఈ అయిదేళ్ల పాలన చూసి వైకాపా ప్రభుత్వాన్ని గెలిపించండి అంటూ పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు ప్రజలను కోరారు. ఎస్సీ,బిసి కాలనీలో వైకాపా సీనియర్ నాయకులు,ఉప సర్పంచ్ బండారు రామారావు, పయిల టీ.వి అప్పారావు ఆధ్వర్యంలో వైకాపా అనకాపల్లి ఎంపి అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు,పెందుర్తి ఎమ్మెల్యే ఆదీప్ రాజ్ ల తరపున నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరువ చేసిన జగనన్నను మరలా ముఖ్యమంత్రిగా గెలిపించాల్సిన అవసరం ఎంతైన ఉందని తెలిపారు.సంక్షేమ పథకాల జాతర మరలా కొనసాగాలంటే మే 13 న జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా బూడి ముత్యాలు నాయుడును, ఎమ్మెల్యేగా అదీప్ రాజ్ లను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పోతల అప్పలనాయుడు, చుక్క రవి కుమార్,చీపురుపల్లి అప్పారావు, వార్డు మెంబర్లు పైలా అప్పలనాయుడు, పైలా వెంకటరావు, చిరికి శ్రీను,రొంగలి శ్రీను,గొల్లి రమేష్, సంతోష్ బహుదూర్, గేదల అప్పారావు, పైలా పైడం నాయుడు, చీపురుపల్లి శ్రీను, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పాడేరులో టిడిపికి షాక్

## పలువురు సీనియర్ నాయకులు. సుబ్బారెడ్డి సమక్షంలో జాయిన్



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గం లో టిడిపి సీనియర్ నాయకులు. వైసిపి పరిశీలకులు, వెంకటలక్ష్మి పీలా. ఆధ్వర్యంలో. వై వి సుబ్బారెడ్డి చేతుల మీదగా కండువా వేసుకున్నారు.

టిడిపి పార్టీ క్యాడర్ పట్టించుకోక పోవడం సీనియర్లకి ఏ బాధ్యత ఇవ్వకపోవడం. ఇక పార్టీలో భవిష్యత్తు లేదని తెలుసుకొని నియోజకవర్గంలో ఎంతోమంది నాయకులు అసంతృప్తితో ఉన్నారని నాయకులు తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నారని. పరిశీలకులు వెంకటలక్ష్మి పీలా, సూచనలతో పార్టీలోకి జాయిన్ అయ్యామని. పాడేరు నియోజకవర్గంలో. భారీ మెజార్టీతో వైసిపి పార్టీని గెలిపిస్తామని తెలిపారు.

**పార్టీలో జాయిన్ అయినవారు**

1. అడపా నరసింహమూర్తి మాజీ ఎంపీటీసీ టిడిపి 2 వణుగూ దేముడు ఎక్స్ ఎంపీటీసీ తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ అధ్యక్షులు పాడేరు 3 సాగిన బొంజు పడాల్ ex Mptc పాడేరు టిడిపి 4 కేరాబు లక్ష్మి. ఎక్స్ ఎంపీటీసీ కాంగ్రెస్ జీకే వీధి 5. సమర్ప సూర్యకాంతం సర్పంచ్ టిడిపి 6 సిహెచ్ గోపాల్ రావు ఎక్స్ సర్పంచ్ సిపిఐ జీకే విధి దుప్పల వాడ 7. కొర్ర సుబ్బారావు వార్డ్ మెంబర్ టిడిపి 8 శోభ బాలయ్య పడాలి గ్రామ కమిటీ టిడిపి ప్రెసిడెంట్ 9 వంతల అర్జునరావు వార్డు మెంబర్ గ్రామ కమిటీ అధ్యక్షులు టిడిపి అయినాడా పాడేరు 10. వంతాల ప్రసాద్ టిడిపి సలుబు వార్డు మెంబర్ పాడేరు 11. కొర్ర మోహన్ రావు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు 12. వంతల సీతారాం ఎక్స్ ఉపసర్పంచ్ సిపిఐ పార్టీ వార్డు మెంబర్ జీకే వీధి 13. లికాలేభూ రాంబాబు వార్డ్ మెంబర్ కాంగ్రెస్ జీకే వీధి 14 వంతల పదులం ఎక్స్ వార్డ్ మెంబర్ సిపిఐ జీకే వీధి 15. గేమిలి బాలకృష్ణ వార్డు మెంబర్ టిడిపి 16. జనపరెడ్డి రమణ డిగ్రీ కళాశాల వైస్ చైర్మన్ పాడేరు.

# బాచుపల్లిలో గోడకూలి ఏడుగురి మృతి

బాచుపల్లి: హైదరాబాద్‌లో విషాదం చోటుచేసుకుంది. గోడకూలి ఏడుగురు మృతిచెందారు. మంగళవారం సాయంత్రం బాచుపల్లిలోని రేణుక ఎల్లమ్మ కాలనీలో వర్షానికి గోడ కూలింది. రాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఏడు మృతదేహాలను గుర్తించి వెలికితీశారు. పోస్ట్‌మార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతులను తిరుపతిరావు (20), శంకర్ (22), రాజు (25), రామ్ యాదవ్ (34), గీత (32), హిమాన్షు (4), ఖుషిగా గుర్తించారు.

బాచుపల్లిలో గోడకూలిన ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. దీనికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షంతో ఒక్కసారిగా గోడ కూలినట్లు అధికారులు ఆయనకు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

**నాలాలో కొట్టుకొచ్చిన రెండు మృతదేహాలు**

నాలాలో రెండు మృతదేహాలు కొట్టుకురావడం కలకలం రేపింది. బేగంపేటలోని ఓల్డ్ కస్టమ్స్ బస్తీ వద్ద ఈ మృతదేహాలను గుర్తించారు. బేగంపేట పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

# పరవాడలో జన సైనికులకు గుర్తింపు లేదా?



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడలో జన సైనికులకు గుర్తింపు లేదా అని సీనియర్ జనసేన పార్టీ నాయకుడు చుక్క నాగు తమ ఆవేదనను వాట్సాప్ వేదిక వినిపించారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి సుమారు 6 సంవత్సరాలు పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసామని కరోనా సమయములో ప్రాణాలను లెక్కచేయకుండా పవన్ కళ్యాణ్ పై ప్రేమతో కరోనా రోగులను చికిత్స నిమిత్తం హాస్పటల్ కి పంపించామని అన్నారు. కానీ నేడు ఎన్నికలు వచ్చే సరికి పొత్తు ధర్మం పాటించాలంటూ ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నామని కానీ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలు నాయకులను కాకుండా ఇటీవల వైకాపా పార్టీ నుంచి జనసేన పార్టీలో చేరిన నాయకులు కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తూ పీటలు వేసి కూర్చోబెట్టడం ఎంతవరకు ధర్మం అని ప్రశ్నిస్తున్నారు. జన సైనికుడు మెకానిక్ నాయుడు మేము ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్న సుమారు 80 మంది జన సైనికులు తిండి తినకపోయినా జనసేన పార్టీ కోసం గ్రామంలో ప్రధాన పార్టీలను ఎదిరిస్తూ తమ వంతు భాగంగా పేదలకు ఆర్థికంగా సహాయ సహకారాలు చేపట్టామని అన్నారు. కానీ నేడు పార్టీ అధిష్టానం మమ్ములను, మా వెనక ఉన్న కార్యకర్తలను పట్టించుకోవటం లేదని ఇదే ధోరణి కొనసాగితే కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని నాగు హెచ్చరించారు. పార్టీ సిద్ధాంతాలు నచ్చి, పార్టీని నిలబెట్టేందుకు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా, కుటుంబాలను విడిచి పవన్ కళ్యాణ్ పై అభిమానంతో ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఇన్ని సంవత్సరాలు కష్టపడ్డ కార్యకర్తలకు విలువ లేకుండా పోయిందని, పవన్ కళ్యాణ్ చెప్పినట్లు పూరి గుడిసెల్లో ఉండి జండా పట్టుకున్న కార్యకర్తకు విలువ ఇవ్వాలని అన్నారే అవి మీ మాటలు ఊహల్లో ఉంటాయి కానీ పరిమితం కాదని ఇక్కడ అంతా సీన్ రివర్స్ లో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కసారి పరవాడ పై జనసేన పార్టీ అధిష్టానం దృష్టి సారించాలని నాగు అన్నారు.

# గడపగడపకు ప్రచారంలో కొణతాలకు అపూర్వ ఆదరణ





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక భీమునిగుమ్మం, మళ్ళవీధి ప్రాంతాల్లో బుధవారం ఉదయం జనసేన గడపగడపకు ప్రచారం జోరుగా సాగింది. ప్రచారంలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి కొణతాల రామకృష్ణ కు ప్రతి గడపలోనూ పూల వర్షం కురిపిస్తూ హారతులు ఇస్తూ జై జనసేన అంటూ జై జై లు పలికారు. ముందుగా భీమునిగుమ్మం రామాలయంలో శ్రీరాములవారిని దర్శించుకొని అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ప్రచారాన్ని ప్రారంభించారు.రామకృష్ణ గడపగడపకు వెళ్లి ఆత్మీయంగా పలకరిస్తూ 13వ తేదీన జరగనున్న ఎన్నికలలో గాజు గ్లాస్ గుర్తుకు ఓటు వేయాలంటూ నమూనా ఈవీఎం ను చూపిస్తూ జనసేన గుర్తు గాజు గ్లాస్ పై ఓటు వేసి పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని బలపరచాలని తెలిపారు.విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు రావాలని కేంద్రంలో నరేంద్ర మోడీ గెలవాలని వీరిద్దరికీ రథసారథి మంచి ఉన్నత ఆశయాలు కలిగిన పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం ఏర్పడాలని అప్పుడే మన రాష్ట్రం మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని మీ పిల్లల భవిష్యత్తు కు బంగారు బాట పడుతుందని తెలియజేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన నాకు గాజు గ్లాసు గుర్తుపై అలాగే ఎంపీ అభ్యర్థి అయిన సీఎం రమేష్ కి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుందరపు గెలుపుకై నటులు,కుటుంబ సభ్యుల ప్రచారం



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ఎన్డీయే కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలంటూ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ జానీ,బుల్లితెర నటీనటులు పూజా మూర్తి,సహస్ర నాయుడు,హాసిని,తారక్,ఉత్తరాంధ్ర జనసేన సమన్వయ కమిటీ ముఖ్య ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్, విజయ్ కుమార్ సతీమణి దమయంతి దమయంతి, శైలజ, చండీలతో పాటుగా బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు పలు మండలాల్లో, యలమంచిలి పట్టణంలో తులసీనగర్ లో మంగళవారం రాత్రి ప్రచారం చేపడుతూ అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బిజెపికి చెందిన సీఎం రమేష్ కు కమలం గుర్తుపై 3వనెంబర్ పైన, యలమంచిలి నియోజకవర్గ శాసనసభ స్థానానికి జనసేన నుంచి పోటీ చేస్తున్న సుందరపు విజయ్ కుమార్ కు గాజు గ్లాసు పైన ఈవిఎం ప్యాడ్ లో 8వ నెంబర్ పైన బటన్ నొక్కి తమ విలువైన ఓటును వేయాలంటూ ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల తరుపున పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరిగి సొంత గూటికి చేరిన వైసిపి నాయకులు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మలసాల



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ సమక్షంలో బుధవారం మాజీ కౌన్సిలర్లు విన్నకోట రాజా సతీష్, విన్నకోట అన్నపూర్ణమ్మ, లట్టాల పద్మావతి, బిజెపి నాయకులు ఎల్ఐసి ఉమా, టీడీపీ డొంక సాయి టిడిపి కార్యకర్తలు వైసీపీలో చేరారు. వీరికి భరత్ కుమార్ పార్టీ కండువా వేసి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు.. ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ను పార్టీ అధిష్టానం ఎప్పుడు విస్మరించిందని వారి కష్టసుఖాల గురించి ఆలోచిస్తుందని చెప్పారు వైసీపీలో ఉన్న నాయకులకు కార్యకర్తలకు సమాజంలో గౌరవ మర్యాదలు ఉంటాయని తెలియజేశారు.. విన్నకోట రాజా సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు నాకు మెచ్చి వైసిపి లోకి రావడం జరిగిందని చెప్పారు..రానున్న ఎలక్షన్లో భరత్ కుమార్ గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమం లో అనకాపల్లి ఎంపీ డాక్టర్ బి.వి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

Sugar Free
Fitearly
నడివయస్కులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन
फिट एर्ली
వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?
మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?
దిగులు చెందకండి.
"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.
సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ఠ వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com
HERBINDO LABS PRIVATE LIMITED
HEALTH AND HAPPINESS
Compli
HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

# ఎన్నికల్లో వాడే 'సిరా' చుక్క ఎందుకు చెరిగిపోదు



ఎన్నికల పోలింగ్‌లో ప్రతిఒక్కరి వేలికీ సిరా చుక్క పెడతారు తెలుసు కదా. ఎన్నికల్లో ఓటరు తన ఓటుహక్కు వినియోగించుకున్నాక మళ్లీ ఓటేసి రిగ్గింగ్‌కు పాల్పడకుండా అదో ప్రత్యేక ఏర్పాటు. ఒక్కసారి సిరా గుర్తు వేలిపై పడితే.. కొన్ని వారాల పాటు చెరిగిపోదు. అసలీ సిరా చుక్క వాడకం తొలిసారి ఎప్పుడు మొదలైంది? అది ఎందుకు చెరిగిపోదు? దీని ప్రత్యేకతలేంటి?

**అందుకే చెరిగిపోదు..**

ఈ సిరాను కర్ణాటక రాష్ట్రంలోని మైసూర్‌కు చెందిన మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిష్ లిమిటెడ్ (MPVL) అనే కంపెనీ తయారుచేస్తుంది. కేంద్ర ప్రభుత్వం 1962లో సిరా ఉత్పత్తి కోసం ఈ కంపెనీకి అనుమతిచ్చింది. నేషనల్ ఫిజికల్ లేబొరేటరీస్ ఫార్ములాతో సిరా ఉత్పత్తి బాధ్యతను ఈ కంపెనీకి అప్పగించారు. అప్పటినుంచి ఇప్పటివరకు దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. ఈ సిరాను సరఫరా చేస్తుంటారు. ఈ సిరాలో 7.25 శాతం సిల్వర్ నైట్రేట్ ఉన్నందున వేసిన వెంటనే చెరిగిపోదు. 2006 ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ఓటరు ఎడమ చేతి చూపుడు వేలు గోరు పైభాగం నుంచి కిందివరకు సిరా గుర్తు వేస్తున్నారు. అంతకన్నా ముందువరకు గోరు పైభాగపు చర్మంపైనే వేసేవారు.

**1950ల్లోనే పేటెంట్..**

అసలు ఓటర్లకు సిరా వేసే విధానం చాలాకాలం పాటు లేదు. 1950లోనే ఈ సిరా పేటెంట్‌ను భారత్‌లోని నేషనల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పొందింది. ఆ తర్వాత సీఎస్ఐఆర్ (కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్)కి చెందిన నేషనల్ ఫిజికల్ లాబొరేటరీ ఈ సిరాను అభివృద్ధి చేసింది. అనంతరం దీన్ని మైసూర్‌లోని మైసూర్ పెయింట్స్ అండ్ వార్నిష్ లిమిటెడ్ అనే చిన్న కంపెనీకి ఉత్పత్తికి అనుమతించింది. ఈ కంపెనీని 1937లో మైసూర్ మహారాజు కృష్ణరాజ వడియార్ స్థాపించారు. ఈ కంపెనీ భారత్‌లో 1962లో జరిగిన మూడో సార్వత్రిక ఎన్నికల సమయంలో తొలిసారి ఈ సిరాను మైసూరు ప్రాంతంలోనే వాడారు. అప్పటినుంచి దేశవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల పోలింగ్‌లో వాడుతున్నారు..

ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడానికి చాలా ముందుగానే కేంద్ర ఎన్నికల సంఘం మన ఓటర్ల సంఖ్యను పరిగణనలోకి తీసుకొని ఆర్డర్ ఇస్తుంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో ఈసారి దాదాపు 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారు. దీంతో ఎన్నికల కోసం 30 లక్షల సిరా వయల్స్ అవసరం. దీనికోసం రూ.55 కోట్లు ఖర్చు చేస్తున్నారు. 5 మిల్లీలీటర్ల వయల్ 300 మందికి సరిపోతుందట.

**తయారీలో చాలా సీక్రెట్!**

ఈ ప్రత్యేక సిరా తయారీ ఫార్ములా చాలా రహస్యంగా ఉంచుతారట. ఎంపీవీఎల్ డైరెక్టర్లకు సైతం తెలియకుండా గోప్యత పాటిస్తారు. ఆ సంస్థలో పనిచేసే ఇద్దరు కెమిస్ట్‌లకు తప్ప ఇంకెవరికీ ఈ తయారీ విధానం తెలియదట. వాళ్లు అందుబాటులో లేని అనివార్య పరిస్థితుల్లో నమ్మకస్తులైన తమ తర్వాత ఉద్యోగులకు మాత్రమే ఈ ఫార్ములాను సదరు కెమిస్ట్‌లు బదిలీ చేస్తారని సమాచారం.

**ఇక్కడి సిరా 29 దేశాలకు సరఫరా..**

దేశీయంగా తయారవుతున్న సిరాకు అంతర్జాతీయంగా చాలా డిమాండ్ ఉంది. మన దేశంలోని అన్ని రాష్ట్రాల ఎన్నికలకు సరఫరా చేయడంతో పాటు 1976 నుంచి మొత్తంగా దాదాపు 29 దేశాలకు ఇక్కడినుంచే ఎగుమతి అవుతోంది. పాకిస్తాన్, అఫ్గనిస్తాన్, నేపాల్, మయన్మార్, ఇరాక్, ఇండోనేషియా, లెబనాన్, అల్జీరియా, దక్షిణాఫ్రికా, శ్రీలంక, సూడాన్, సిరియా, టర్కీ, ఈజిప్టు తదితర దేశాల్లో ఎన్నికల సమయంలో ఈ సిరాను వినియోగిస్తున్నారు.

# వైసీపీలోకి చేరిన పలువురు నాయకులు

**మునగపాక, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర బీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ యువ నాయకులు కాండ్రేగుల చందు,సర్పంచ్ ఆడారి త్రిమూర్తులు,సరిస శ్రీనుల ఆధ్వర్యంలో బుధవారం నాడు మునగపాక మండలం పాటిపల్లి పంచాయతీ మంగళవారి గ్రామానికి చెందిన వై.నవీన్,ఎ.పవన్, జె.జగదీష్,ఎ.మనోజ్, వై. మణికుమార్,పి.జగదీష్,వై కార్తీక్,ఎ.కిరణ్,ఎస్.వంశీ, ఎస్.జగన్, కె.జగదీష్,కె.లోకేష్,కె. నరసింహమూర్తి,ఎ. హరీష్,ఎ చిన్న తదితరులు జనసేనను వీడి వైసీపీలో చేరారు.వీరికి యువి రమణ మూర్తి రాజు పార్టీ కండువాలు వేసి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలోకి వచ్చిన యువత మాట్లాడుతూ తమలో కొంతమంది మొట్టమొదటి ఓటును వినియోగించనున్నామని,తమ మొదటి ఓటును ఫ్యాను గుర్తుపై వేసి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కన్నబాబుకి వేయడం ద్వారా వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి తమ మద్దతు తెలియజేస్తామని కాండ్రేగుల చందు, సరిస శ్రీను సారథ్యంలో పార్టీకి పనిచేస్తామని తమ కుటుంబ సభ్యులందరితో కూడా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మునగపాక మండలం ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.


శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

ఆహ్వానము

శ్రీవరాహలక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలం,

విశాఖపట్నం జిల్లా

శ్రీ స్వామి వారి చందనోత్సవము (నిజరూప దర్శనం)



తేది.10.05.2024 శుక్రవారం శ్రీ స్వామి వారి చందనోత్సవం

కావున భక్తులు అందరు విచ్చేసి శ్రీ స్వామి వారి దర్శించి తరించ ప్రార్థన

తేది.10.05.2024న జరుగు శ్రీ స్వామి వారి చందనోత్సవము రోజున శ్రీ స్వామి వారి సన్నిధిలో పరోక్ష సేవ ద్వారా భక్తుల యొక్క గోత్రనామములు చదువబడును. ఈ పరోక్ష సేవలో పాల్గొను భక్తులకు చందన ప్రసాదము మరియు స్వామి వారి ప్రసాదము పోస్టు ద్వారా పంపబడును. ఈ సేవకు ప్రత్యక్షముగా పాల్గొను అవకాశము లేదు. ఈ సేవకు పరోక్షముగా పాల్గొను భక్తులు ఆన్లైన్ వెబ్ సైట్ ద్వారా www.aptamples.ap.gov.in నందు రూ.1116/- రుసుములు చెల్లించవచ్చును.

Website: www.aptemples.ap.gov.in &

Email id: endow-eosvinsd@gov.in, Contact: 9390501082

శ్రీ సింహాద్రినాధ నిత్య అన్నప్రసాద పథకమునకు విరాళములు ఇవ్వండి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులుకండి

శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు
అనువంశిక ధర్మకర్త

ఎస్.శ్రీనివాసమూర్తి
కార్యనిర్వహణాధికారి
సింహాచలం దేవస్థానం


# నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు,మెగా డిఎస్సీ పై తొలి సంతకం





**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఎన్డీఏ కూటమి మేనిఫెస్టోలో ప్రతీ అంశం ఖచ్చితంగా అమలు చేస్తామని అని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అరకు పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి రవికుమార్ పెనుమాక అన్నారు,బుధవారం ఆయన కొయ్యూరు మండలం బుధరాళ్ళ లో ఇంటిఇంటి ప్రచారం చేశారు, బీజేపీ, జనసేన, టీడీపి కూటమి అభ్యర్థులు కు మద్దతు బుధరాళ్ళ బీజేపీ నేతలు తో కలసి ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని, విద్యుత్ చార్జీల పెంపు,చెత్త పన్ను బస్ చార్జీలు పెంపు వంటివి రాష్ట్రంలో ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారు అని తెలిపారు, వైసీపీ ప్రభుత్వం పై అని ఎన్డీయే కూటమి తప్పక విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తారని కూటమి ప్రభుత్వం వస్తే ఎన్డీఏ మేనిఫెస్టో లో మెగా స్పెషల్ డిఎస్సీ మొదటి సంతకం చేస్తారని తెలిపారు, , నిరుద్యోగ యువత కు 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు 3000 వేల రూపాయల నిరుద్యోగ భృతి, మహిళలు కు ఉచితంగా బస్ సౌకర్యం, దివ్యఅంగులకు 6000 పింఛన్, వృద్ధులకి 4000 రూ పింఛన్, ప్రతీ గృహిణి కి నెలకు 1500 రూ చొప్పున ఏడాదికి 18,000 వేల రూ చొప్పున ఇస్తామని తెలిపారు.

అదేవిధంగా ప్రతీ చదువుకునే విద్యార్థులకు ఏడాదికి15,000 వేల రూపాయలు చొప్పున ఎంతమంది ఉన్నా ఇస్తారని తెలిపారు, రైతులకు 20,000 రూపాయల ఇవ్వనుందని 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వనున్నారు. అని ప్రతీ గ్రామ వాలింటర్ కు 10,000 రూ ఇస్తారని ,మహిళలు కు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తామని తెలిపారు , బీజేపీ,టీడీపి, జనసేన, ఉమ్మడి మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను అమలు చేస్తారని తెలిపారు ,అదేవిధంగా రాష్ట్రంలో అభివృద్ధి చెయ్యాలి అనుకుంటే ఎన్డీయే కూటమి అభ్యర్థులు కొత్తపల్లి గీత బీజేపీ గుర్తుకు కమలం గుర్తుకు ,కూటమి పాడేరు అసెంబ్లీ అభ్యర్థి గిడ్డి ఈశ్వరి ని సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలు ను అభ్యర్థించారు ,ఈ కార్యక్రమంలో యువమోర్చా నేత దులపల్లి సుజీవ్ కుమార్ ,బీజేపీ మైనారిటీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రమణ తదితరులు వారపు సంత లో ప్రచారం నిర్వహించారు.

# ఎండైనా .. వానైనా ప్రచారంలో దూసుకెళ్తున్న విజయ్ చంద్ర



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సీతానగరం మండలం అప్పయ్య పేట, బుడ్డిపేట, దయానిధిపురం, పూనుబుచ్చుంపేటగ్రామాల్లో ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి అభ్యర్థి బోనెల విజయచంద్ర విస్తృతంగా ఎన్నికల ప్రచారం ఎక్కడికి వెళ్ళినా విజయ్ చంద్రకు అఖండ స్వాగతం పలుకుతున్న ప్రజలుమీలో ఒకడిని, ఎల్లప్పుడూ మీతోనే ఉంటా... మీ సమస్యలను.. మా సమస్యలుగా తీసుకొని పరిష్కరిస్తారని... సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని అలాగే బిజెపి ఎంపీ అభ్యర్థి కమలం గుర్తు కే మీ ఓటు వేయండి కోరిన ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి విజయచంద్ర.ఇచ్చిన హామీలు నెరవేర్చిన పార్టీ టిడిపి పార్టీ అని తెలిపిన ఎమ్మెల్యే అభ్యర్థి విజయ్ చంద్ర యువత భవిష్యత్తు బాగుపడాలంటే మళ్ళీ చంద్రబాబు సీఎం కావాలి.పార్వతీపురం నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన విజయచంద్ర పార్వతీపురం నియోజకవర్గంలోని విద్యార్థులు చదువు కోసం అధిక ప్రాధాన్యత ఇస్తాం బోనెల విజయ్ చంద్ర ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రౌతు వేణుగోపాల్ నాయుడు,సబంగి శ్రీను, మీసాలవెంకటరమణ, సూరి, తెంటురామరావు, సంకర సింహచలం,పోల పరుశురాం, రెల్ల ప్రసాద్, సాయి, మరియు టిడిపి,జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


శిఖరం ఆర్ట్ థియేటర్స్
హైదరాబాద్ Regd. No. 416/18




పదకవితా పితామహులు
శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల వారి
616వ జయంతి సందర్భంగా

సంగీత - నాట్య నీరాజనం

19-05-2024 ఆదివారం
ఉ. 11.00 గంటలకు
వేదిక : శ్రీ త్యాగరాయ గానసభ,
చిక్కడపల్లి, హైదరాబాద్.

సంగీత, నాట్య గురువులకు ఆహ్వానం





కూచిపూడి, భరతనాట్యం, పేరిణి,
ఆంధ్రనాట్యం, కథక్, సోలో
మరియు బృంద నాట్యాల పద్ర్రర్శనలు
- అన్నమయ్య సంకీర్తనలు, వాయిద్య,
గాత్ర, సంగీతం



రిజిస్ట్రేషన్‌ల చివరి
తేది 10-05-2024

9494523562

జి. కృష్ణ
స్థాపక కార్యదర్శి


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 94937 77390, 7382585777. Arilova : 90149 11305 Maddilapalem : 99084 24231, Yelamanchili : 9441356676